18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 6 నవంబర్ 2024 | పేజీలు 11

## పెద్దశేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప దర్శనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు పెద్ద శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి, అమ్మవార్లు తిరుమాడ వీధుల్లో దర్శనమివ్వగా పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. అటు రామావతారంలో



లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు వైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు దాసభక్తికి మారురూపంగా నిలిచే తన ప్రియభక్తుడైన ఆదిశేషుడిపై ఉభయ దేవేరులతో కలిసి ఊరేగుతూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని సాక్షాత్కరింపజేస్తున్నాడు. అందుకే స్వామివారు బ్రహ్మోత్సవ వాహనసేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో చినజీయర్ స్వామి, టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి, సివీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈఓ లోకనాథం, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, పేష్కార్ రామకృష్ణలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

జిల్లాలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జాయింట్ వర్కింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గల 3,60,000 మంది రైతులలో 1.90లక్షల మంది మాత్రమే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో సభ్యత్వం కలిగి ఉన్నారని, రైతులు వారికి అవసరమైన ఎరువులు విత్తనాలు, సంబంధిత సామాగ్రి కి సంబంధించి సంఘాల ద్వారా రుణాలు పొందుతున్నారని, ఈ సంఘాల ద్వారా బహుళార్థక సేవలను అందించేందుకు కృషి చేయాలని రైతులకు సంబంధించిన అంశాలతో పాటు ఇతరత్రా వ్యాపారాలు నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని నాబార్డు ద్వారా పొందే వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నాబార్డ్ నిధులతో నిర్మించిన గోడౌన్‌లను నిరుపయోగంగా కాకుండా వ్యవసాయ అనుబంధ శాఖలకు, ఐసిడిఎస్, హౌసింగ్ శాఖలకు అవసరమైన సామగ్రిని భద్రపరచుకునేందుకు వినియోగించుకునేలా సంబంధిత అధికారులతో చర్చించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ నాగవల్లి,నాబార్డు ఏ జిఎం సునీల్, డిసిసిబి సీఈఓ మనోహర్ గౌడ్, వ్యవసాయ పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ, డాక్టర్ ప్రభాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వికలత్వం లేనివారికి వికలాంగ పింఛన్లా...!

**వైసీపీ హయాంలో భారీగా నకిలీ వికలాంగ సర్టిఫికెట్లు**

**నకిలీ సర్టిఫికెట్ల ధృవీకరణలో కొందరు వైద్యుల చేతివాటం**

**నకిలీ వికలత్వం తేలితే కఠిన చర్యలు తప్పవంటున్న ప్రభుత్వం**

### నకిలీ సదరన్ సర్టిఫికెట్లపై ప్రభుత్వం కొరడా

**స్వచ్ఛందంగా వదులుకో... లేకుంటే జైలుకే**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**

గత ప్రభుత్వ పాలనలో ప్రజా జనాన్ని ఎన్ని రకాలుగా కొల్లగొట్టాలో అన్ని రీతులలో ప్రభుత్వ సొమ్మును దోచుకుతిన్నారు. అంతేకాకుండా చివరకు వికలాంగులకు అందించే వికలాంగపెన్షన్ సైతం వదలకుండా అందులోను తమ చేతివాటాన్ని ప్రదర్శించి నకిలీ వికలత్వం సర్టిఫికెట్లతో నేటికీ పెన్షన్లను పొందుతున్నారు. వైసిపి ప్రభుత్వం కూలిన తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు కుటమి ప్రభుత్వం ఈ నకిలీ వికలాంగ పెన్షన్ దారులపై కొరడా దుళిపించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ నకిలీ సర్టిఫికెట్లతో పెన్షన్ పొందుతున్న వారిని గుర్తించి వారిపై చర్యలకు ఉపక్రమించే విధంగా విధి విధానాలను రూపొందిస్తున్నారు.ఈ మేరకు వీటిని గుర్తించేందుకు ప్రభుత్వ పరంగా మంత్రులతో కమిటీ కూడా వేయడం జరిగింది. ఎలాంటి వికలత్వం లేకపోయినా వికలాంగ సర్టిఫికెట్లను అక్రమార్గంలో పొంది వేలకు వేల రూపాయలను పెన్షన్ రూపంలో ప్రభుత్వ ధనాన్ని దోచుకు తింటున్న నకిలీ వికలాంగులను ఎట్టి పరిస్థితులలో వదలకూడదని అన్ని జిల్లా అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు చిత్తూరు జిల్లాలో సైతం వికలాంగ ఫంక్షన్ ద్వారా సుమారు రెండు లక్షల డెబ్బై మూడు వేల మందికి పైగా వివిధ రకాల పెన్షన్లను పొందుతున్నారు.ఇందులో వృద్ధాప్య పెన్షన్ కింద 1,46,000మంది పైగా లబ్ధి పొందుతున్నారు. అలాగే వితంతు పెన్షన్ కింద 59,000మంది పైగా వీరితోపాటు ఒంటరి మహిళలు 5751 మంది పెన్షన్లను నాలుగువేల రూపంలో పొందుతున్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వికలాంగులకు సంబంధించి ప్రభుత్వం సుమారు 35950 మంది వరకు రూ.6వేలు పెన్షన్‌ను

మిగతా 2లో

## సంఘమిత్ర కాదు.. అవినీతి పుట్ట..!

**సంఘమిత్ర అక్రమాలపై సమగ్ర విచారణ అవసరం**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** గ్రామీణ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి లక్షాదికారులు కావడమే లక్ష్యంగా ప్రభుత్వం వెలుగు సంఘాలు ఏర్పాటు చేసింది. గత రెండు దశాబ్దాల నుంచి గ్రామీణ మహిళలు తమ వ్యక్తిగత పొదుపు, రుణసాయం పొందడం, తిరిగి చెల్లించడం జరుగుతోంది. ఈ వ్యవస్థ నిర్వహణ, ఆర్థిక సాయం తదితర అంశాలపై ఆరుమాసాల కోసారి అడిట్ కూడా నిర్వహిస్తారు. ఆడిట్‌లో సంఘాల లోని లీడర్ స్థాయి సంఘమిత్రాలు అవినీతికి పాల్పడుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అవినీతి మరింత పెరిగి పోతోంది. సంఘమిత్రలు కూడా అలాంటి ఆరోపణలు ఉన్నప్పటికీ కొనసాగుతుండటం పలు విమర్శలకు దారి తీసింది.

**పుంగనూరు పరిధిలోతాజాగా...** ఈ సంఘమిత్రకు వీఓ బుక్స్ కూడా సరిగా రాయడం రాదు. ఇతర వ్యక్తుల దగ్గర డబ్బులు ఇచ్చి గ్రూప్ బుక్‌లను రాయించుకుంటుంది. డ్వాక్రా గ్రూపు బుక్కుల్లోనూ



మిగతా 2లో

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రక్షాళన జరిగేనా?

5 లో

## కుప్పంలో వైఎస్సార్‌సీపీకి ఎదురుదెబ్బ

**మున్సిపల్ ఛైర్మన్ సుధీర్ పార్టీకి, ఛైర్మన్ పదవికి రాజీనామా**

**సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న డాక్టర్ సుధీర్**

**చంద్రబాబు షరతులకు ఓకే చెప్పి, ఆ లేఖ పంపి రాజీనామా**



# అవినీతి లక్ష్యంగా ఎమ్మెల్యే కుటుంబం

### ఎమ్మెల్యే ఆరణి అవినీతిపై విచారణ చేపట్టాలి

### టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసుదేవ్ యాదవ్ డిమాండ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అక్రమ సంపాదన లక్ష్యంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అవినీతికి పాల్పడుతూ ఎమ్మెల్యేగా గెలవడానికి ఖర్చుపెట్టిన డబ్బును తిరిగి సంపాదించుకోవడానికి తన కుటుంబ కుటుంబ సభ్యులు, అనుచరులతో ప్రత్యేక దందాకి తెరలేపారని, ఆయన చేసిన అవినీతి అక్రమాలపై విచారణ విచారణ చేపట్టాలని టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసుదేవ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ ద్వారా కేటాయించిన మద్యం దుకాణాలలో చిత్తూరుకు సంబందించిన తన అనుచరవర్గాన్ని దింపి ఆయనే నేరుగా షాపులను నడుపుతున్నారని ఆరోపించారు. తన కుటుంబ సభ్యులు అనుచరుగనంతో నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ విభాగాల్లో దందాలను తెర లేపుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ లోని పెండింగ్ బిల్స్ కలిగిన ప్రతి కాంట్రాక్టర్లకు 15 శాతం కప్పం కట్టాలని హుకుం జారీ చేశారన్నారు. ఇప్పటి వరకు సుమారు 100 కోట్ల ఆర్జనను ఎమ్మెల్యే ఆరణి దాటేశారన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల మార్గాలను నిర్మించే సమయంలో తమ స్థలాలను పోగోట్టుకున్న వారికి అందించే టిడిఆర్ బాండ్ల విషయంలోనూ పర్సంటేజ్లు ఇవ్వాలని భూ బాదితులకు అల్టిమేటం జారిచేశారన్నారు. తిమ్మినాయుడు పాలెం మార్గంలో భూమిని కొల్పోయిన వారిని ఇలానే బెదిరించారని ఆరోపించారన్నారు. అప్పట్లో మాస్టర్ ప్లాన్ రోడ్ల విషయంలో మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డికి వెయ్యి కోట్లు ముట్టాయని గగ్గోలు పెట్టారని, ఇప్పుడు మేము చేస్తున్న ఆరోపణలపై విచారణ చేసి నిజాలు నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. టిడిఆర్ బాండ్ల లబ్దిదారులు 700 మంది ఎవ్వరికి ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదన్నారు. ఎమ్మెల్యేగా తిరుపతి స్థానిక ప్రజలకు ఆరణి అందుబాటులో లేరన్నారు. ప్రజా సేవకి కాకుండా ఖర్చు పెట్టిన డబ్బులను సంపాదించుకోవడానికే వచ్చినట్లుగా ఉందన్నారు. టిటిడిపైన, మున్సిపాలిటీలో కూటమి ప్రభుత్వం చేసిన విజిలెన్స్ విచారణ చేశారని, అయినా ఎక్కడా తప్పులు జరగలేదని తేల్చారన్నారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లు అమర్నాథ్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, చింతా రమేష్, మాధం చంద్ర, హరికృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## పాత్రికేయుడికి ఎమ్మెల్యే పరామర్శ



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం నడవలేని స్థితిలో ఇంట్లోనే ఉంటూన్న నిసార్ అహ్మద్ ఖాన్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటికెళ్ళి పరామర్శించి నీకు నేనున్నానని ధైర్యం చెప్పారు. ఎటువంటి అవసరం వచ్చిన తాను అండగా ఉంటానని అధైర్య పడాల్సిన పనిలేదని తెలిపారు. ఆయనతోపాటు పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బిజెపి శాసనసభ పక్ష నేత, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును బిజెపి నేతలు ఘనంగా సత్కరించారు. తిరుపతి పర్యటనలో భాగంగా నగరంలోని ఓ ప్రైవేటు హోటల్లో మంగళవారం బిజెపి జిల్లా సంస్థకి విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లాలో బిజెపి సభ్యత్వాలు పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. బిజెపి సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, రాజశేఖర్ రెడ్డి, బాల భాస్కర్, ప్రభాకర్ నాయుడు ఎమ్మెల్యేను సత్కరించిన వారిలో ఉన్నారు.



## గుడిమల్లం ఆలయంలో పరకామణి లెక్కింపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం గుడిమల్లం ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు ఆధ్వర్యంలో స్వామి వారి పరకామణి లెక్కింపు జరిగినది. 52 రోజులకుగాను రూ.2,56,406లు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తిరుపతి తనిఖీదారు సమక్షంలో ఈవో రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయం మోహన్. డిజిటల్ అసిస్టెంట్ సమక్షంలో గుడిమల్లం గ్రామస్తులు సమక్షం పరకామణి జరిగింది.



## బ్యానర్ తెచ్చిన తంట వ్యక్తికి గాయాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ బోయకొండలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బోయకొండ ఆర్ఆర్ కాలనీకి చెందిన సురేష్ కుమారుడు యశ్వంత్ నవంబర్ 1వ తేదీ తన పుట్టినరోజు సందర్భంగా తన మిత్రులు బోయకొండ బస్టాండ్ వద్ద బ్యానర్ ఏర్పాటు చేశారు. శుక్రవారం బర్డ్తే పార్టీ అయిపోయిన తర్వాత తిరిగి వెళుతున్నప్పుడు అక్కడకు సురేంద్ర, గురుప్రసాద్, గణేష్ వచ్చి బ్యానర్ చింపేశారు. ఎందుకు చింపారని యశ్వంత్ మిత్రులు అడగగా దౌర్జన్యానికి దిగగా వారు వెళ్ళి పోయారు. తర్వాత యశ్వంత్ తండ్రి సురేంద్ర సోమవారం ఎందుకు మా పిల్లల బ్యానర్ చింపారని అడుగ్గా మంగళవారం ఉదయం యశ్వంత్ బస్టాండ్‌లో తన కూల్‌డ్రింక్ షాప్ దగ్గర ఉండగా కొట్టి షాపును ధ్వసంచేశారని బాధితుడు యశ్వంత్ తెలియజేశాడు. గాయ పడిన యశ్వంత్‌ను పుంగునూరు ప్రభుత్వా ఆసుపత్రికితరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వికలత్వం లేని వారికి వికలాంగ పింఛన్లా..!

(మొదటిపేజీ తరువాయి)

అందిస్తున్నారు. అయితే జిల్లావ్యాప్తంగా ఇంత మంది నిజమైన వికలత్వం కలిగిన వారు ఉన్నారంటే ఆశ్చర్యమేస్తోంది. ఇతర జిల్లాలను పోలిస్తే చిత్తూరు జిల్లాలో అత్యధికంగా వికలాంగ పెన్షన్లను పొందుతున్నట్లు తెలుస్తోంది. దీంతో వికలాంగ పెన్షన్లపై జిల్లాలో గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆ ప్రభుత్వ హయాంలో జిల్లాకు చెందిన ఓ పెద్ద మంత్రి నియోజకవర్గంలోనే వేల సంఖ్యలో నకిలీ వికలాంగ సర్టిఫికెట్లను సమర్పించి నేటికీ నిజమైన వికలాంగుల్లాగా పెన్షన్లను దర్జాగా దోచుకు తింటున్నారని తెలుస్తోంది. ఆ పెద్దాయన కనుసైగల్లోలో జిల్లాలో అనేక అక్రమాలు చోటు చేసుకున్న అడిగే నాథుడే కరువు అవడంతో వారు ఆడింది ఆట పాడింది పాటగా చలామణి అయింది. చివరకు వికలాంగుల పెన్షన్లు సైతం వదలకుండా అందులో కూడా తమ చేతివాటం చూపడం . అలాంటి వాటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొరడా దులిపించి వికలాంగుల సర్టిఫికెట్లను దారి మళ్ళించి వారి పైన అలాగే ఆ సర్టిఫికెట్లను ధ్రువీకరించి ఇచ్చిన వైద్య అధికారుల పైన కఠినమైన చర్యలకు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ నకిలీ వికలాంగ సర్టిఫికెట్లను పొందిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని వీరందరిని గుర్తించేందుకు గ్రామ సభలను ఏర్పాటు చేసి గుర్తించాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో ఎలాంటి వికలాంగత్వం లేకపోయినా కొంతమంది వైద్యులు 10 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు లంచాలను తీసుకొని సర్టిఫికెట్లను ఇచ్చినట్లు తెలిసింది. అత్యధికంగా చిత్తూరు జిల్లాలోని నగిరి, గంగాధర నెల్లూరు, పుత్తూరు, పుంగనూరు, పలమనేరు పరిధిలో నుండి దొంగ సర్టిఫికెట్లను అధికంగా ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి చేపడుతున్న చర్యలతో అప్పట్లో దొంగ సర్టిఫికెట్లను ఇచ్చిన డాక్టర్ల గుండెల్లో రైళ్లు రైలు పరిగెత్తు తున్నాయి. ఎప్పుడు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని భయభ్రాంతులకు గురి అవుతూ ఇప్పటినుండే తమకు తెలిసిన అధికార పక్షానికి చెందిన నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అలాగే అహంకారంతో అధికారాన్ని దుర్వినియోగం చేసిన ఆ మంత్రి పైన కూడా ఈ పెన్షన్ల వ్యవహారంలో చర్యలు తీసుకునే విధంగా కూటమి ప్రభుత్వం చూస్తోంది. అత్యధికంగా పుంగనూరు నియోజకవర్గంలో నకిలీ వికలాంగులు పొందుతున్న పెన్షన్లపై దృష్టి సారించి వారిని చట్ట పరంగా శిక్షించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. కనీసం ఐదు శాతం నుండి 10% మాత్రమే వికలాంగత్వం ఉన్న వారు కూడా అంకెల గారడీతో తీసుకుంటున్న అనధికార పెన్షన్ స్వచ్ఛందంగా వదులుకోవాలని లేనిపక్షంలో జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని కూడా పరోక్షంగా ప్రభుత్వ అధికారుల నుండి హెచ్చరికలు. ఇది ఇలా ఉండగా గత ప్రభుత్వంలో జరిగిన పెన్షన్ల అవక తవకలను గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతూ నే మరోపక్క జనవరి నెల నుండి కొత్త పెన్షన్లను ఇచ్చేందుకు పక్కా ప్రణాళికతో నిజమైన లబ్ధిదారులను గుర్తించే పనిలో నిమగ్నమైంది అలాగే 50 సంవత్సరాలు దాటిన బీసీలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా వికలాంగుల పెన్షన్ను ఎలాంటి వికలాత్వం లేని దాగా కోరులు అప్పనంగా దోచుకు తింటున్న వారిపై చర్యలు తీసుకోక తప్పదు అని తెలుస్తుంది.

## సంఘ మిత్ర కాదు.. అవినీతి పుట్ట..!

(మొదటిపేజీ తరువాయి)

అవకతవకులున్నాయి. ఆమెకు బుక్స్ సరిగా రాయదు. అని తెలిసి కూడా అధికారులు ఎందుకు సంఘమిత్రగా ఉంచుకున్నారో అధికారులకే తెలియాలి. ఆమె వయస్సు ఇప్పటికే 58 సంవత్సరాలు చదువు కూడా అంతంత మాత్రమే. అన్ని గ్రూపులను బెదిరిస్తు వారికి వచ్చే ప్రతి పథకంలోనూ తనకు వాటా కావాలంటుందని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు వడ్డీ లేని రుణాలను"ఉన్నతి ' పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు ఇస్తున్నాయి. అయితే మంగళం పంచాయతీ కంగా నెల్లూరుకు సంబంధించిన సంఘమిత్ర లక్ష్మీ దేవమ్మ కంగా నెల్లూరులోని ఎస్సీ కాలనీ సంబంధించిన గ్రూప్ సభ్యులు రెండు సంవత్సరాల ముందే రూ.50వేలను గ్రూపులోని ఒక్కొక్క సభ్యురాలు తీసుకున్నది అప్పట్లో ఏపిఎం ఇది వడ్డీ లేని రుణాలు మీరు అసలు కడితే సరిపోతుందని చెప్పారని మహిళా సభ్యులు చెప్పారు. అయితే ఇప్పటివరకు ఒక్కొక్క సభ్యురాలు అసలు కాకుండా7500 అదనంగా చెల్లించారు ఈ విషయాన్ని సభ్యులు సంఘమిత్ర ని అడగ్గా పొంతనలేని సమాధానం చెబుతున్నదనీ, సభ్యులందరం కలిసి వెలుగు ఆఫీస్ నందు ఏపీఎంను కలుస్తామంటే ఏపీ ఎం సభ్యులు ఎవరిని వెలుగు ఆఫీస్‌కి రావద్దు అని తెలియజేశారని సంఘమిత్ర డ్వాక్రా గ్రూప్ సభ్యులను బెదిరించి ఆఫీసులకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇంతే కాకుండా సంఘమిత్ర గ్రూపుకు లోన్ చేసి ఇవ్వాలంటే 3000 నుండి 5000 వరకు సభ్యుల నుండి వసూలు చేస్తున్నట్లు తెలిసింది. సంఘమిత్రకు నచ్చిన వారిని మాత్రమే గ్రూపులో లీడర్లుగా తీసుకుంటుందనీ సంఘమిత్రకు నచ్చని గ్రూపులకు సంవత్సరమైనా లోన్లను తీసివ్వదని గ్రూప్ సభ్యులు వాపోతున్నారు. పుంగనూరు డివిజన్, మంగళం పంచాయితీ కంగా నెల్లూరు అక్రమాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని డ్వాక్రా సంఘసభ్యులు డిమాండ్ చేశారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు

### నాగేంద్రుని పుట్ట వద్ద పూజలు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో నాగులచవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు, మంగళవారం పలు దేవాలయాలలో మహిళలు నాగేంద్రుని పుట్ట వద్ద పూజలు చేశారు, శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం ఆవరణంలో ఉన్న నాగేంద్రుని పుట్ట వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా అక్కడ ఉన్న నాగేంద్రుని శిలలకు పూజలు చేసి పాలతో అభిషేకాలు చేశారు,పుట్ట వద్ద కూడా నాగులచవితి ప్రసాదాలు పెట్టి పుట్ట చుట్టూ దారం చుట్టి, కొబ్బరికాయలు కొట్టి, హారతులిచ్చారు, మహిళలు చీరలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు చెంగాళమ్మ చెట్టుకు పూజలు చేసి చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుండి నాగేంద్రుని పుట్ట వద్ద భక్తులతో కిటకిటలాడింది, ఆలయ సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి నేతృత్వంలో నాగులచవితి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నాగశిలలకు ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నాగుల చవితి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి తిరుమంజన గోపురం మూడో గోపురం వద్ద ఉన్న స్వామివారి రుద్రపాదాల వద్ద నాగ శిలలకు నాగల చవితి సందర్భంగా దేవస్థానం వేద పండితులు నాగశిలలకు శాస్త్రోక్తంగా అభిషే కించి విశేష పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్ర మంలో దేవస్థానం ఏఈఓ లోకేష్ రెడ్డి, సూపరింటెండెంట్ అండ్ సీఎస్ఓ నాగ భూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఆలయ అధికారులు. సిబ్బంది అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నైపుణ్య గణనపై శిక్షణ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** నైపుణ్య గణనపై తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీకార్యదర్శులు, ఉద్యోగులకు ఈ శిక్షణ ఇచ్చారు. సమగ్ర నైపుణ్య గణన సర్వే ఎలా చేయాలో వరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్, మాస్టర్‌ట్రైనర్ వినయ్, జోషి నికేతన్, ఉదయ్ పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## టీటీడీ చైర్మన్‌ని సన్మానించిన నాయకులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్ నాయుడు తన పుట్టిన ఊరికి వెళుతుండగా, మార్గమధ్యంలో నేంద్రగుంట వద్ద పాకాల మండలం టిడిపి నాయకులు చైర్మన్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమనేని ప్రభాకర్‌నాయుడు, నాగరాజు నాయుడు, పద్మజా రెడ్డి, చాముండేశ్వరి, మోహన్, మహేష్, కుమార్‌స్వామి, వాసు, రెడ్డి ప్రసాద్, భరత్ మురళి, మీనా, కళావతి, పుష్ప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యం అల్లుకుంది... గాడిలో పెట్టేదెవరు...?

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తీగలు అల్లుకున్నాయి. ఎవరైనా అటువైపుగా వెళితే.. వర్షాలు పడితే.. విద్యుత్ సరఫరా అయ్యి ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో,వెదురుకుప్పం మండలం, జక్కదొన గ్రామంలో చెరువు పక్కనే రహదారికి అనుకొని ఉంది. నిర్లక్ష్యం వీడి ప్రమాదం జరగకముందే వీటిని తొలగించాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా పలు ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు అల్లుకొని ఉన్న తీగలను తొలగించాలని రైతులు కోరుకుంటున్నారు. సంబంధిత అధికారులు సిబ్బందిని గాడిలో పెట్టాలని చెబుతున్నారు.



## నాగుల చవితి ప్రత్యేక పూజలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గ్రామంలోని శివాలయంలో మంగళవారం వేకువ జాము నుంచే నాగుల చవితి సందర్భంగా శివాలయాల్లో, నాగుల పుట్టల వద్ద మహిళలు పూజలు చేపట్టారు. నాగల చవితి సందర్భంగా ప్రతి ఏటా మహిళలు ఒక్కపొద్దు ఉండటం ఆనవాయితీ. నాగుల పుట్టల చుట్టూ దారాలు చుట్టి, పుట్టలో పాలు పోసి గుడ్డు వేసి పుట్ట చుట్టూ మహిళలు తిరుగుతూ పూజలు చేపట్టారు. కార్తీక మాసంలో వచ్చే ఈ నాగుల చవితి నాడు మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.



## కేజిబివి విద్యార్థినులకు కరాటే దుస్తులు వితరణ

**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కేజిబివి స్కూల్, గుడుపల్లె విద్యార్థినులకు లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్‌చే కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థినులకు రూ.25వేల విలువగల కరాటే దుస్తులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులు విచ్చేసిన కుప్పం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థినులకు కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో మనోధైర్యని నింపుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతుందని చెప్పారు అదేవిదంగా కరాటే దుస్తులను వితరణ ఇచ్చిన మధు స్టోర్స్ అధినేత మధుసూదన్‌ను అభినందించారు. లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ అడ్వైసర్ మహేష్ మాట్లా డుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రతివారం విద్యార్థినులకు ఉచితంగా కరాటే, యోగ శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మాధవి, లయన్స్ క్లబ్ డైరెక్టర్లు సెల్వం, లెనిన్, పిఈటి స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అవినీతిని ప్రశ్నించేందుకే జనసేన ఆవిర్భావం

**అంబటి జగన్ స్టిక్కర్‌తో తిరుమలకి ఏ ధైర్యంతో వచ్చారు?**

**కూటమి నేతలు తప్పు చేసినా జనసేన ప్రశ్నిస్తుంది**

**జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు అరాచకాలను ప్రశ్నించేందుకే 13 ఏళ్ల క్రితం జనసేన పార్టీ ఆవిర్భవించిందని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ జనసేనాని పవన్ కళ్యాణ్ గత వైసీపీఅవినీతి పాలనలో ప్రశ్నిస్తూ, వారి దోపిడీని అరికడుతూ తప్పుడు పాలనకు చరమగీతం పాడి, కూటమిపాలనను కేంద్ర ఎన్డీఏ పాలన ద్వారా తీసుకువచ్చారని కొనియాడారు. తమ కూటమి వారైనా తప్పు చేస్తే ప్రశ్నించడం ఖాయమన్నారు. నిన్న తిరుమల దర్శనానికి వచ్చిన వైసిపి నేత అంబటి రాంబాబు చొక్కాకు ఫ్యాన్ పార్టీ స్టిక్కర్ వేసుకొస్తే టిటిడి విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నేడు అంబటిని అడ్డుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని, రేపు వైసీపీ వారు పార్టీ బ్యానర్లతో రావడానికి అయినా వెనుకాడరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి రోజవ్వ కూటమి నేతలు రాజీనామా చేయాలని మాట్లాడిన మాటలకు స్పందిస్తూ కుర్చీలో కూర్చోవడానికి టీవీలో జబర్దస్త్ షోలో జడ్జి కుర్చీ కాదని చురకలు అంటించారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలపై స్పందిస్తూ మాట్లాడిన మాటలను వైసిపి పేటీఎం డాగ్స్ సోషల్ మీడియాలో హల్చల్‌చేస్తూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని హెచ్చరించారు. అనంతరం జనసేన రాష్ట్రకార్యదర్శి ఆకేపాటి సుభాషిణి మాట్లాడుతూ తమ ఫ్యామిలీని టార్గెట్ చేశారన్నారు. అప్పటినుండి తాను సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న ఇలాంటి వాటిపైనే తమ జనసేనాని ప్రశ్నిస్తారని కొనియాడారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన నేతలు సుమన్‌బాబు, కిషోర్, శ్రీనివాసులు, నవీన్, సుధీర్, సుధాకర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.







## చెవిరెడ్డికి రాజకీయ ఆరంగేట్రం తన వల్లే

**టీడీపీ ప్రధాన కార్యదర్శి మబ్బు దేవనారాయణరెడ్డి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:**

వైసీపీకి చెందిన తాజా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాజకీయ ఆరంగేట్రం చేయడానికి, 2001లో జడ్పీటీసీగా గెలవడానికి కారణం తానేనని టిడిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి (పెద్దబ్బ)పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో భాస్కర్ రెడ్డి రాజకీయ నేపథ్యం, 40 ఏళ్ల వీరి కుటుంబాల మధ్య ఉన్నటువంటి రాజకీయ సంబంధాలను వివరించారు. భాస్కర్ రెడ్డి తండ్రి తన తండ్రి మబ్బు రామిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఒక పాలేరుగా ఉండేవాడన్నారు. ఆయన వారి ఇంటిలో ఉన్న దానికంటే తమ హొటల్లో తమతో గడిపిన కాలమే ఎక్కువన్నారు. అలాంటి తమ కుటుంబం గురించి ఆదివారం రోజున వైసిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమం సందర్భంగా చెవిరెడ్డి మాట్లాడిన మాటలు తనకు బాధ కలిగించాయన్నారు. తిరుపతి రూరల్ మండలం మొత్తం తమ మబ్బు కుటుంబానికి, అదేవిధంగా తన తండ్రి మబ్బు రామిరెడ్డికి వీరాభిమానులు ఇప్పటికీ ఉన్నారని అన్నారు.గత 40 ఏళ్లుగా అప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నా, ప్రస్తుతం తాము టిడిపిలో ఉన్నా తమ వెంటనే నడుస్తున్నారని తెలిపారు. ఆ ఆప్యాయతతోనే తాము చెప్పిన మాట కోసం చిరురెడ్డి భాస్కర్‌రెడ్డి విజయానికి కారణమయ్యా రన్నారు. 2019లో 40 వేలకు పైగా మెజార్టీతో గెలిచిన భాస్కర్ రెడ్డి నిన్నటి 2024 ఎన్నికల్లో తన కుమారుడు మోహిత్ రెడ్డి 40 వేల ఓట్ల తేడాతో ఎందుకు ఓడిపోయాడో చెవిరెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.25 మంది ఎమ్మెల్యే స్థాయి నేతలు తన కుమారుడిని ఓడించారని తమపై నిందలు వేయడం తగదన్నారు. తాము తమ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని గెలుపు కోసం పనిచేయక భాస్కర్ రెడ్డి కుమారుడికి ఎందుకు పని చేస్తామని ప్రశ్నించారు. నానికి ఓటేస్తే తమకు వేసినట్లేనని రూరల్ ప్రాంత ప్రజలకు తాను చెప్పడం వల్లే తమ కుటుంబంపై ఉన్న అభిమానంతో ప్రజలు టిడిపికి ఓట్లు వేశారని స్పష్టం చేశారు. 2001లో నీ ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉండేది? ప్రస్తుతం నీ స్థాయి ఏ విధంగా ఉంది అనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలని భాస్కర్ రెడ్డికి హితవు పలికారు. సమావేశంలో మబ్బు యువసేన నాయకులు చంద్రబాబు, వాసుదేవరెడ్డి, సిద్ధారెడ్డి, షేర్ పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

**మృత్యుకూపంగా స్వర్ణముకి ఇసుకరీచ్**

**ఇసుకాసురుల దాహానికి పసి ప్రాణం బలి**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో ఇసుక అవసరాల కోసం చిట్టమూరు మండలం మెట్టు సమీపంలోని స్వర్ణముఖి నదిలో తీసిన గుంతలో సోమవారం సాయంత్రం చిక్కుకుని స్థానిక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వీరేంద్ర సాయి (15) మృతి చెందగా మంగళవారం మృతదేహాన్ని బయటకు తీశారు. స్థానికులు కథనం మేరకు మెట్టు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వీరేంద్ర సాయితో పాటు మరో ముగ్గురు స్నేహితులు కలిసి స్వర్ణముఖిలో సరదాగా ఈతకు వెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా విచ్చల విడిగా ఇసుక తవ్వకాల కోసం జరిపిన గుంతల్లో చిక్కుకుని ఊపిరాడక మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు కోట మండలం విద్యానగర్ సొంత గ్రామం. పదవ తరగతి ఫలితాల్లో రికార్డు స్థాయిలో మార్కులు, అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న మెట్టు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తమ కుమారుడుకు మంచి భవిష్యత్తు ఉంటుందని చేర్పించిన తల్లిదండ్రులకు పుత్ర శోకం మిగిలింది.ఉన్నతంగా ఎదిగి, ఉద్ధరిస్తాడనుకున్న కొడుకు విగతజీవిగా పడి ఉండడాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రుల ఆర్తనాదాలు సంఘటనా స్థలం వద్ద మిన్నంటాయి.విషయం తెలుసుకున్న వెంటనే ఎస్సై చిన్న బలరామయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాలిరెడ్డిపాలెం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు కూడా తెలిపారు. కాగా ప్రజల తలరాతలు మార్చాలని ప్రభుత్వాలను మార్చినా పాలకుల ధనదాహానికి పేదల ప్రాణాలు సమిధలుగా మారుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్వర్ణముఖిలో మంగళవారం వీరేంద్రసాయి మృతే సాక్ష్యమని స్థానికులు ఆరోపించారు. నేటికీ కొందరు బడా నాయకులు ఆధ్వర్యంలో విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు యధావిధిగా కొనసాగిస్తున్నారని కూడా ఆరోపించారు. అడ్డగోలు ఇసుక తవ్వకాలతో ఏర్పడ్డ గుంతల్లో పడి గతంలో ఒకరు మృతి చెందగా, మంగళవారం వీరేంద్ర సాయి మృతితో ఆందోళన వ్యక్తం చేశారు.అవినీతి అధికారుల అండదండలతో అడ్డగోలు ఇసుక తవ్వకాలను అరికట్టి, ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి, ఉన్నతాధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.





# వైకాపా నాయకుల అసత్య ఆరోపణలు

**- టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** వైకాపా నాయకులు శవ రాజకీయాలతో పాటు అసత్య ఆరోపణకు పాల్పడుతున్నారని టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి.కోదండ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టిడిపి జిల్లా పత్తి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోదండ యాదవ్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎర్రావారిపాలెంలో మైనర్ బాలిక పై అత్యాచారం జరగలేదని , కొందరు వ్యక్తులు మద్యం మత్తులో అమ్మాయి పై దాడిచేస్తే స్థానికులు కాపాడారని ఆ అమ్మాయి తండ్రి, పోలీసు ఉన్నతాధికారులు, వైద్య పరీక్షలు చేసిన అనంతరం వైద్యాధికారులు సైతం అత్యాచారం జరగలేదని స్పష్టం చేసారు. కానీ వాస్తవాలు ను వక్రీకరిస్తూ మాజీ మంత్రి వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్కె రోజా అత్యచారం జరిగినట్లు, నిజాలు బయటకు రాకుండా సీఎం చంద్రబాబు నాయుడు, ఐటి విద్య శాఖ మంత్రి లోకేష్ పోలీసులపై వత్తిడి చేస్తున్నారు అని తప్పుడు ఆరోపణలు, చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక మైనర్ బాలిక పై అత్యాచారం జరగకుండానే జరిగినట్లు ప్రచారం చేస్తే ఆ అమ్మాయికి, ఆ కుటుంభానికి ఎంత బాధ కలుగుతుందో ఎంత నష్టం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తప్పుడు ప్రచారం చేయడం దారుణం, నేరం అని గత వైకాపా పాలనలో 2 వేలకు పైగా మహిళ ల పైన దాడులు, అనేక హత్యలు, అత్యాచారారాలు జరిగినా అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి, రోజాతో సహా మంత్రులు ఏమాత్రం స్పందించలేదు , ఎటువంటి చర్యలు చేపట్టలేదు, మద్యం, గంజాయి మత్తులో కొన్ని దురదృష్ట సంఘటనలు జరిగితే రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, హెూం మంత్రి వంగలపూడి అనిత వెంటనే స్పందించి నిందుతులనే వెంటనే అరెస్టులు చేయిస్తూ ఆ కుటుంబాలను ఆదుకుంటున్నారని, రోజా, వైకాపా నాయకులు పరామర్శల పేరుతో ఫేక్ ప్రచారాలు చేస్తూ శవ రాజకీయాలు చేస్తూ రాజకీయ లబ్ధి కొరకు ప్రాకులాడుతున్నారన్నారు. సీఎం, హెూం మినిస్టర్ ఫెయిల్ అయ్యారు. రాజీనామాలు చేయండి అని రోజా డిమాండ్ చేయడం సిగ్గు చేటు అని, ఆలా అయితే వైకాపా పాలన లో జరిగిన సంఘటనలకు బాధ్యత వహిస్తూ మీరెందుకు రాజీనామాలు చేయలేదో ప్రజలకు తెలుపాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ అన్నారు.

# ప్రజలకు సరైన సమయంలో సేవలందించాలి

**- నెల రోజుల సమయం ఇసున్నా.. అనంతరం అధికారులపై చర్యలు**
**- స్థానిక ఒత్తిళ్లు ఉంటే నన్ను సంప్రదించండి - ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఎన్నికల విజయ అనంతరం రేణిగుంట ఉన్న మండల వ్యాప్తంగా అధికారులతో, ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... గడిచిన ప్రభుత్వ పరిపాలన తీరులాగా కాకుండా అధికారులు అందరూ సమయపాలనలో ప్రజలకు సేవలు అందించే విధంగా నిధులు నిర్వహించాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నానని సున్నితంగా హెచ్చరించారు. అనంతరం మండల పరిధిలోని 19 పంచాయతీలు ఉన్న తాగునీటి, పారిశుధ్యనికి కాలువలకు సీసీ రోడ్లకు సంబంధించి, ఎస్టిమేషన్ అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారి పై ఆగ్రహం:.... కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశ కార్యక్రమంలో మండలంలో ఓ విద్యుత్ శాఖ అధికారి సమావేశానికి హాజరు కాకపోవడంపై బొజ్జల సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే:** ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొని మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజల సమస్యలను విని వారి నుండి నేరుగా ఎమ్మెల్యే వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి భారీగా చేరుకున్నారు. వినతి పత్రాలు స్వీకరించిన అనంతరం సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. త్వరలోనే మండలంలో ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తానని అదేవిధంగా ముస్లింల ఈద్గా,షాదీ మహాల్‌లకు సంబంధించిన సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ప్రజలు సమస్యలతో అధికారులు వద్దకు వచ్చినప్పుడు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రేణిగుంట తాసిల్దార్, ఎంపీడీవో, రేణిగుంట మండల అధ్యక్షుడు ముని చంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుబ్రహ్మణ్యం రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# సంక్షేమ హాస్టళ్ళలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సంక్షేమ హాస్టళ్ళను స్థానిక శాసనసభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట స్థానిక గుడియాత్తం రోడ్డులోని బీసీ హాస్టల్ ను తనిఖీ చేసిన ఆయన అక్కడ అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. హాస్టల్ భవనాలు పెచ్చులు ఉండడంతో పాటు వర్షాలు పడ్డప్పుడు పలు గదులు ఉరుస్తున్న విషయం ఆయన దృష్టికి రావడంతో అన్ని గదులను పరిశీలించారు. అదేవిధంగా స్నానపు గదులు, మరుగుదొడ్లు,పైప్ లైన్లతోపాటువంటగదులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్లో అందుతున్న సౌకర్యాలు, మెనూ పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సీ-1 ఎస్సీ- 2 బాలుర వసతి గృహాలను సైతం ఆయన పరిశీలించారు. అక్కడి విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండడానికి గల కారణాలను వార్డలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు కల్పించాల్సిన అంశాలను ఆరా తీశారు. అనంతరం లక్ష్మీ నగర్ కాలనీలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. హాస్టల్లో వార్డెన్ లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థినీలకు అందుతున్న అల్పాహారాన్ని పరిశీలించి సక్రమంగా మెనూ అందిస్తున్నారా లేదా అని విద్యారుల నుండి వివరాలు



రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టణంలోని వసతి గృహాలను ఏర్పాటుచేసి దశాబ్దాలు గడుస్తుండడంతో కొన్ని భవనాలకు మరమ్మత్తులు మరియు ఎస్సీ బాలికల కొరకు నూతన వసతి భవనాన్ని నిర్మించనున్నామన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే నూతన భవన ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయించామని కాబట్టి త్వరలోనే విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఏ.ఈ విద్యాసాగర్, పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి. బాలాజీ, పట్టణ నాయకులు ఆర్. బి. సి. కుట్టి,గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు,నాగరాజు,కృష్ణమూర్తి గౌడు, బి.ఆర్. సి. కుమార్,కోటి ,నదీమ్, కిరణ్, సుధాకర్,సుబ్బు,జగ,రామ్మూర్తి,శేఖర్, లతో పాటు హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలలో బ్రెస్ట్ క్యాన్సర్ స్వీయ పరీక్ష పోస్టర్లు ఆవిష్కరించిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మంగళవారం స్థానిక కలెక్టరేట్లో మహిళ ల్లో బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ కు సంబంధించిన స్వీయ పరీక్ష పోస్టర్ ను ఆరోగ్యశాఖ , పరివర్తన స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాన్సోరియమ్ ఆఫ్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సి - హాయ్ ) సంస్థ మరియు పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా వ్యాప్తంగా మహిళ ల్లో బ్రెస్ట్ క్యాన్సర్ నివారణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారు స్వీయ పరీక్ష చేసుకొని దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ లో ఉచితంగా పరీక్షలు చేసికొని చికిత్స పొందాలని, అలాగే ప్రతి మహిళ తమ ఆరోగ్య సంరక్షణ కోసం బ్రెస్ట్ క్యాన్సర్ హెల్ప్ యాప్ డౌన్లోడ్ చేసుకుని తద్వారా మరింత అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఎచ్ఓ డా.శ్రీహరి, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి అమర్నాథ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# సూర్య దినపత్రిక వార్తకు స్పందన

## ప్రభుత్వ కార్యాలయాలు వద్ద పిచ్చి మొక్కలు తొలగింపు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండల కాంప్లెక్స్ ఆవరణంలో పిచ్చి మొక్కలు పెరిగిపోయి కార్యాలయాలు భవనాలు కనిపించలేదని సూర్య దినపత్రికలో వార్త ప్రచురితం కావడంతో ఎంపీడీవో చంద్రమౌళి స్పందించి మండలంలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులు వచ్చి కార్యాలయాల వద్ద పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరిగింది. పిచ్చి మొక్కలు తొలగించడంతో ప్రభుత్వ కార్యాలయాలు భవనాలు కనిపిస్తుంది. కార్యాలయాల వద్ద దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో మలాథిన్ స్ప్రే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమం హరిత రాయబారులు పాల్గొన్నారు.



# టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకి పలువురు ఆత్మీయ స్వాగతం

**- బీఆర్ నాయుడుకి ఆత్మీయ స్వాగతం పలికిన ఎమ్మెల్యే గురజాల**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్‌గా నియమితులైన బిఆర్ నాయుడుకి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆత్మీయ స్వాగతం పలికారు. మంగళవారం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న బిఆర్ నాయుడును ఎమ్మెల్యే గురజాల జగన్ కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం పెనుమూరు మండలం బిఆర్ నాయుడు స్వగ్రామం దిగువ పూనేపల్లిలో స్వగృహం నందు నిర్వహించిన అభినందన సభలో పాల్గొని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు సి ఆర్ రాజన్, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, జంగాలపల్లి శ్రీనివాసులు, థామస్, మురళీ మోహన్, బొజ్జల సుధీర్ రెడ్డి పలువురు ఉమ్మడి పార్టీల నాయకులు ఉన్నారు.

**బీఆర్ నాయుడుకి స్వాగతం పలికిన చీర్ల కిరణ్**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** టీటీడీ పాలకమండలి నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న బి.ఆర్ నాయుడు. వీరికి తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. వీరితో పాటు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి గుంటూరు రేఖ, వర్కింగ్ ప్రెసిడెంట్ వంకీపురం పవన్ తదితరులు పాల్గొన్నారు.







# కుప్పంలో వైఎస్సార్‌సీపీకి ఎదురుదెబ్బ..

**మున్సిపల్ చైర్మన్ సుధీర్ పార్టీకి,**
**చైర్మన్ పదవికి రాజీనామా**
**- సీఎం చంద్రబాబు సమక్షంలో**
**టీడీపీ కండువా కప్పుకున్న డాక్టర్ సుధీర్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇతర పార్టీల నుంచి వచ్చేవారు తెలుగు దేశం పార్టీలో చేరాలంటే కచ్చితంగా వారు తమ పదవులకు రాజీనామా చేసి రావాలని చంద్రబాబు కండిషన్ పెట్టారు. ఈ క్రమంలోనే సుధీర్ వైఎస్సార్‌సీపీకి, మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసిన తర్వాతే తెలుగు దేశం పార్టీలో చేరారు. రెండు, మూడు నెలల క్రితమే సుధీర్ టీడీపీలో చేరతారని ప్రచారం జరిగింది.. కానీ చివరి నిమిషంలో వాయిదా పడింది. చివరికి సుధీర్ తన అనుచరులతో కలిసి వచ్చి అధికార పార్టీలో చేరారు. తన ఛైర్మన్ పదవికి సంబంధించిన రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్‌కు పంపారు. అనంతరం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో డాక్టర్ సుధీర్ తెలుగు దేశం పార్టీలో చేరారు. ఆయనకు చంద్రబాబు పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబుతోనే కుప్పం సమగ్ర అభివృద్ధి సాధ్యమని తామంతా నమ్ముతున్నామని.. ఆయన వెంట కలిసి నడిచేందుకే అన్ని పదవులకు రాజీనామా చేశానని సుధీర్ తెలిపారు. ఇతర పార్టీల నుంచి వచ్చేవారు తెలుగు దేశం పార్టీలో చేరాలంటే కచ్చితంగా వారు తమ పదవులకు రాజీనామా చేసి రావాలని చంద్రబాబు కండిషన్ పెట్టారు.

ఈ క్రమంలోనే సుధీర్ వైఎస్సార్‌సీపీకి, మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసిన తర్వాతే తెలుగు దేశం పార్టీలో చేరారు. రెండు, మూడు నెలల క్రితమే సుధీర్ టీడీపీలో చేరతారని ప్రచారం జరిగింది.. కానీ చివరి నిమిషంలో వాయిదా పడింది. చివరికి సుధీర్ తన అనుచరులతో కలిసి వచ్చి అధికార పార్టీలో చేరారు. అయితే సుధీర్ తన పదవులకు రాజీనామా చేయడం ఆసక్తికరంగా మారింది. అక్కడ ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందా అనే చర్చ జరుగుతోంది. కుప్పం మున్సిపాలిటీలో 25 వార్డులు ఉన్నాయి.. 19 చోట్ల వైఎస్సార్‌సీపీ, ఆరుచోట్ల టీడీపీ కౌన్సిలర్లు గెలిచారు. అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కుప్పంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ టీడీపీలోకి వచ్చేందుకు ప్రయత్నించగా గ్రీన్ సిగ్నల్ రాలేదు. ఆయనతో పాటూ 11మంది కౌన్సిలర్లు తెలుగు దేశం పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు.. కానీ వైఎస్సార్‌సీపీ నుంచి చేరికలకు టీడీపీ అధిష్టానం నో చెప్పింది. ఆ తర్వాత రెండు నెలల క్రితం సుధీర్ చేరికలకు సిద్ధంకాగా చివరి నిమిషంలో వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా డాక్టర్ సుధీర్ వైఎస్సార్‌సీపీతో పాటూ తన మున్సిపనల్ ఛైర్మన్, కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసిన తర్వాత పసుపు కండువా కప్పుకున్నారు.

**వై నాట్ కుప్పం మున్సిపల్ ఛైర్మెన్:** గత జగన్ సర్కార్ చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. 2021 నవంబర్ లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి కుప్పంను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేశారు. దీంతో మొత్తం 25 కౌన్సిలర్ స్థానాలకు గానూ వైసీపీ 19 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. ఆ ఉత్సాహం టార్గెట్ కుప్పం అసెంబ్లీగా వైసీపీ పని చేసింది. వై నాట్ కుప్పం అని ఆ పార్టీ అధినేత జగన్ సైతం అనేక సార్లు మీటింగ్ లలో ప్రకటించారు. కుప్పం ఇన్చార్జి భరత్ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. చంద్రబాబు కంచుకోట అయిన కుప్పంలో విజయం సాధించి సత్తా చాటాలని ప్రయత్నించింది. అయితే.. గత ఎన్నికల్లో సీన్ రివర్స్ అయ్యింది. కుప్పంలో చంద్రబాబు ఎనిమిదో సారి విజయం సాధించారు. చంద్రబాబు చేతిలో పరాజయం పాలైన భరత్ నియోజకవర్గంలో పెద్దగా కనిపించడం లేదు. ఇటీవల ఆయన కనిపించడం లేదంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా నమోదైనట్లు సమాచారం. అయితే.. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ కుప్పంతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే పుంగనూరు మున్సిపల్ చైర్మన్ టీడీపీ గూటికి వచ్చేలా వ్యూహాలు రచించింది. అనంతరం ఇప్పుడు కుప్పం మున్సిపల్ చైర్మన్ కూడా టీడీపీ కండువా కప్పుకున్నారు. రానున్న రోజుల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా వలసలు ఉండే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.



# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రక్షాళన జరిగేనా?



శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సంవత్సరానికి రూ.150 కోట్లు ఆదాయం కలిగి ఉన్నది. ఇంత ఆదాయం కలిగిన దేవస్థానమునకు ఐఏఎస్ స్థాయి కలిగిన అధికారిని నియమించాల్సి ఉంది. రెవెన్యూ జాయింట్ కమిషనర్ స్థాయి కలిగిన శ్రీకాళహస్తి ఆలయానికి ఆర్డీఓ సాయి అధికారి బాపిరెడ్డి ఈఓగా బాధ్యతలు తీసుకున్నారు. రెవెన్యూ శాఖకు చెందిన ఆయన దేవాదాయ శాఖకు రావడం ఇదే మొదటిసారి. రెవెన్యూకు, దేవదాయ శాఖకు పరిపాలనలో చాలా తేడాలున్నాయి. భూములు సమస్య తప్ప మిగిలినవన్నీ ఆయనకు సంబంధం లేని అంశాలే. వాటిపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉంది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం రాహు కేతు క్షేత్రమైన శ్రీకాళహస్తిలో అనేక సమస్యలున్నాయి. ఆలయంలో దళారులు బెడద ముఖ్యమైనది. మొన్నటి వరకు ఇన్చార్జిగా వ్యవహరించిన చంద్రశేఖర్ ఆజాద్ వచ్చిన వారం రోజుల్లో దళారులు ఆలయంలోకి రావడానికి భయపడ్డారు. ఆ తర్వాత మెల్ల మెల్లగా అందరూ రాకపోకలు సాగిస్తున్నారు. వీరికి కొందరు సిబ్బందికి మంచి సంబంధాలున్నాయి వీరిలో రాజకీయ. వివిధ శాఖలు వారున్నారు. సిబ్బందికి సంప్రదాయ వస్త్రధారణ మంచి ఫలితాలను ఇస్తున్నది. అయితే రాహు కేతు పూజలు చేసుకునే భక్తులు కూడా సంప్రదాయ వస్త్రధారణ చేయాలనే ఆజాద్ నిబంధన ఇబ్బందికరంగా మారింది. సంప్రదాయ దుస్తులు లేని పురుషులను బలవంతంగా వెనక్కి పంపడంపై వివాదాలు జరిగాయి. సిబ్బందిలో జవాబుదారీతనం పెరిగింది. పనుల్లో వేగం పుంజుకుంది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తారనే భయం సిబ్బందిలో ఏర్పడింది. అయితే ఆలయ పరిపాలనకు కొత్త ఆయన బాపిరెడ్డి ఏ విధంగా వ్యవహరిస్తారో చూడాలి. గత ఐదేళ్ల పాలనలో మాస్టర్ ప్లాన్ పూర్తిగా మరుగున పడింది. మాస్టర్ ప్లాన్ స్థలంలో లాడ్జి నిర్మాణానికి నాయకులు అవసరమైన అన్ని అనుమతులు దగ్గరుండి ఇప్పించారు. మాస్టర్ ప్లాన్‌కు తూట్లు పొడిచారు. అదేవిధంగా తాత్కాలిక షెడ్లను నిర్మించి నిధులను దుబారా చేశారు. దివంగత మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆశయాలు మేరకు మాస్టర్ పాన్ అమలు చేయాల్సిన బాధ్యత ఆయన కుమారుడైన ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఉంది. అన్యాక్రాంతమైన ఆస్తులను తిరిగి ఆలయానికి స్వాధీనం చేయడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలి. రాహు కేతు పూజల్లో అవినీతి అక్రమాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. భరద్వాజ తీర్థం ప్రాంతాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలు కల్పించే విధంగా దాతలను సంప్రదించి. విరాళాలు సేకరించాల్సి ఉంది. భక్తులకు స్నానపు గదులు. సెల్ఫోన్ కౌంటర్లు. చెప్పులు స్టాండ్లు ఉచితంగా పలుచోట్ల ఏర్పాటు చేయాలి. కైలాస గిరిలో పచ్చదనం పెంచడానికి మరిన్ని చర్యలు తీసుకోవాలి. రాహు కేతు గ్రహాలకు మించి వ్యవహరిస్తున్న కొందరు అధికారులు. సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే అటువంటి వారిని దూర ప్రాంతాలకు బదిలీ చేయించాలి. భక్తులకు మంచి దర్శనం కలిగే విధంగా ప్రణాళిక చేయాలి. అనవసర నిర్మాణాలు చేసి. నిధులు ఖర్చు చేస్తున్న ఇంజినీరింగ్ వారిపై చర్యలు తీసుకోవాలి. స్థానిక వ్యాపారులు వల్ల భక్తులు మోసపోకుండా నిఘా పెంచాలి. పోలీసులు సహకారంతో ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా నివారించాల్సిన అవసరం ఉంది. రెవెన్యూ శాఖకు చెందిన బాపిరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాటు ఈవోగా కొనసాగడానికి ఉత్తరువు ఇచ్చింది. అందరిలాగా రెవెన్యూ కు ప్రాధాన్యత ఇస్తారా....? పరిపాలనకు పెద్దపేట వెయ్యాలని శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం భక్తులు కోరుతున్నారు.

**- శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్**

## 9న శ్రీవారి ఆలయంలో పుష్పయాగం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో నవంబరు 9న శనివారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. నవంబరు 8న శుక్రవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

**పలు సేవలు రద్దు:** ఈ నెల 8న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. నవంబరు 9న పుష్పయాగం రోజున కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జితసేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** పలువురు ప్రముఖులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కథానాయకి అనన్య నాగళ్ల, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కర్నూల్ టిడిపి ఎంపీ బస్తిపటి నాగరాజు, తెలంగాణ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డిలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల అనన్యా నాగళ్ళ మీడియాతో మాట్లాడుతూ పొటెల్ సినిమా ఘనవిజయం సాధించిందని పొటేల్ సినిమా తనకు మంచి పేరు తెచ్చిపట్టిందన్నారు. స్వామి వారి ఆశీస్సులుతో సినిమా ఘనవిజయం సాధించారన్నారు. పొటెల్ విజయంతో శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.







## తూపిలిపాలెం తీరంలో సునామీ విపత్తులపై మాక్ డ్రిల్



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తూపిలిపాలెం గ్రామంలో మత్స్యకారులకు మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు సునామీ విపత్తులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామయ్య మాట్లాడుతూ నవం బర్, డిసెంబర్ మాసాల్లో వరదలు, తుఫా నులు, సునామి వచ్చే ప్రమాదం ఉన్నం దున ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. టిడిపి మండలం అధ్యక్షుడు దువ్వూరు మధురెడ్డి మాట్లాడుతూ గతంలో సునామీ ప్రభావంతో అనుకోని సంఘటనలు జరిగాయన్నారు. ముందుచూపుతో అధికారులు విపత్తులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలన్నారు. గూడూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ సముద్ర తీరం వద్ద నివసిస్తున్న మత్స్యకారులకు ప్రత్యేక భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, విపత్తులపై సముద్ర తీరం వద్ద నివసిస్తున్న ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ఏపీ ఎస్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో విపత్తులపై ప్రతినిధులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ రావు, ఎస్సై నాగబాబు, మెరైన్ ఎస్ఐ సౌమ్య, ఇరిగేషన్ ఏ.ఈ కృష్ణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమాంజలి, డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్, ఏవో దీప, ఫైర్ సిబ్బంది, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి.వెంకట రమణయ్య, కాపులు మహేంద్ర, గోవిందయ్య, సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రేంజిలో ప్రొటెక్షన్ వాచర్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన బి వెంకటేష్ కుటుంబ సభ్యులకు డీస్పీ శ్రీకాళహస్తి ఎఫ్ ఆర్ ఓ. శ్రీకాళహస్తి పట్టణం వన్ టౌన్ సీఐ. శ్రీకాళహస్తి టూ టౌన్ వారి ఆధ్వర్యంలో పోలీసు, ఫారెస్టు ఫ్యామిలీ ఇతరులు ఆర్థికంగా సహాయం చేశారు. ఇందులో ఇద్దరి పిల్లలు పేరున కొంత మొత్తం ఫిక్సడ్ డిపాసిట్ భార్య తల్లిదండ్రులు కుటుంబ ఖర్చులకు గాను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పెరు పేరున కృతజ్ఞతలు తెలుగుదేశారు.

## భూసార పరీక్షల ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడుకోవచ్చు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడుకోవాలని వ్యవసా య శాఖ అధికారిని హేమలత అన్నారు. కార్వేటి నగరం మండలం కొల్లాగుంట, బట్టు వారి పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది. కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అనుబంధ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఓ మాట్లాడుతూ వరిలో నారుమడి యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, కాలి బాటలు తీయడం వల్ల ప్రయోజనాలు, జనుము, జీలుగా విత్తనాలు వేసుకొని కలియ దున్నడం వల్ల కలుగు లాభాలను, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడడం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా ప్రజల ఆరోగ్యం మరియు భూమి ఆరోగ్యం కూడా కాపాడుకోవచ్చని సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించారు నత్రజని ఎరువుల ను వాడకం తగ్గించుకోవాలని సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడాలని సూచించడం జరిగింది. పశు వైద్య అధికారిని హేమ కుమార్ మాట్లాడుతూ పశువులలో వచ్చు రోగాలు వాటి నివారణ చర్యలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డికి స్వాగత సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డిని టిఎన్‌ఎస్ఎఫ్, తెలుగు యువత నేతలు ఘన స్వాగతం పలికి సత్కరించారు. టిటిడి పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన నర్సిరెడ్డిని మంగళవారం రేణిగుంట విమానాశ్రయంలో బిఎన్‌ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీవారి సేవ చేసేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కు నర్సిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీవారు భక్తులకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. విష్ణువర్ధన్ జానకిరామ్ చంటి నర్సిరెడ్డినీ సత్కరించిన వారిలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. మండలంలోని లింగమనాయుడుపల్లి సమీపంలో పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై సోమవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. జాతీయ రహదారి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఈ వ్యక్తిని ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందని తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు. మృతుడు యాచకుడై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. తొట్టంబేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హోంమంత్రికి దైవ దర్శనంపై ఉన్న శ్రద్ధ అత్యాచార బాధితులపై శ్రద్ధ లేదు

**- పవన్ కళ్యాణ్ మాటల మంత్రి : ఏఐఎస్ఎఫ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు దైవ దర్శనంపై ఉన్న శ్రద్ధ అత్యాచార నిందితులను శిక్షించడంలో లేదని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాటలు మంత్రి అని ఏఐఎస్ఎఫ్ నేతలు ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాలాజీ కాలనీ సర్కిల్లో నిందితులను శిక్షించాలని విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి మాట్లాడుతూ జిల్లాలో విచ్చలవిడిగా అమాయక పసిబిడ్డలు మహిళలపై అత్యాచార లైంగిక దాడుల జరుగుతున్నాయని, పుత్తూరులో మూడు సంవత్సరాల పసిబిడ్డపై జరిగిన దాడి గడవక ముందే ఎర్రవారిపాల్లెంలో ఓ విద్యార్థిని ఇద్దరు వ్యక్తులు బలవంతంగా చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి దాడి చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి మహిళలపై జరుగుతున్న దాడులపై స్పందించాలని, హోంమంత్రి అనిత ఇప్పటికైనా స్పందించి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్టంలో విచ్చలవిడిగా మద్యపానం గంజాయి, డ్రగ్స్ లభించడంతో యువత మత్తులో పసిబిడ్డలను బలి కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటున్న విద్యార్థిని పరామర్శించడానికి వెళ్లిన ఏఐఎస్ఎఫ్ నాయకలను అక్రమంగా అరెస్ట్ చేసి అలిపిరి పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లారు. దీనికి నిరసనగా బుధవారం ఎస్పీ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, హరికృష్ణ, చంద్ర నాయక్, సురేష్, మహిళ సంఘం నాయకురాలు మంజుల, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## 7న రాష్ట్ర గవర్నర్‌చే రాజ్యపురస్కార్ అవార్డు అందుకోనున్న శ్రీకాళహస్తి విద్యార్థి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి విద్యార్థికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఈ నెల 7న విజయవాడ రాజ్ భవన్ నందు జరగే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ అవతరణ దినోత్సవంలో పాల్గొననున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా శ్రీకాళహస్తి బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన సాలపాక్షి శ్రీనివాసులు రాజ్యపురస్కార్ సర్టిఫికెట్ అందుకోనున్నారు. గుంటూరులోని తాడికొండలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర శిక్షణా కేంద్రంలో ఈ ఏడాది ఏప్రిల్ 24 నుండి 28వ తేదీ వరకు జరిగిన రాజ్యపురస్కార్ టెస్టింగ్ క్యాంపులో స్కౌట్ విద్యార్థి శ్రీనివాసులు ఉత్తీర్ణుడయ్యారు. రాజ్ భవన్ లో 7న జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన 10 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు రాష్ట్ర గవర్నరు రాజ్యపురస్కార్ సర్టిఫికెట్లు అందజేస్తారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి రెండో సారి శ్రీకాళహస్తి స్కౌట్ విద్యార్థి అవార్డు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా స్కౌట్ విద్యార్థి శ్రీనివాసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన స్కౌట్ మాస్టర్ షేక్ అజారుద్దిన్ ను జిల్లా కమీషనర్లు టి. రమేష్ బాబు, ఎం ఎం రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం. జయరాం, రాష్ట్ర సహాయ కార్యనిర్వాహక కమీషనర్ కోటేశ్వరరావు, సహాయ కమీషనర్ చింతలపూడి పార్వతి, స్కౌట్ మాస్టర్ యోగానంద, పాఠశాల ప్రధానోపాధ్యా యులు జ్ఞానప్పలు అభినందించారు.

## కన్నుల పండువగా నాగుల చవితి



**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** నాగులచవితి సందర్భంగా మంగళవారం నాయుడుపేట పట్టణం వ్యాప్తంగా నాగులచవితి వేడుకలను మహిళలు ఘనంగా చేసుకున్నారు. మంగళవారం మహిళలు పెద్ద ఎత్తున కన్నుల పండుగగా నాగుల చవితి జరుపుకున్నారు. నాగుల చవితి సందర్భంగా వేకువజామున నాగుల పుట్ట వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు, గుడ్లు, పూలు, పండ్లు పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితి రోజున నాగుల పుట్టలో పాలు పోసి పూజలు చేస్తే వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరి సంపదలు కలుగుతాయని, వారి మాంగళ్య బలం సమృద్ధిగా ఉంటుందన్నారు. నాగదేవతలను గౌరవించటానికి హిందువులు కార్తీక మాసంలో నాగుల చవితిని జరుపుకుంటారు అని వారు చెప్తున్నారు. నాగదేవతలను శాంతింపజేయడం శాంతి, శ్రేయస్సు, రక్షణను తెస్తుంది కాబట్టి హిందూ సంస్కృతిలో ఈ పవిత్రమైన రోజుకు అపారమైన ప్రాముఖ్యత ఉంది. ఇది దీపావళి తరువాత వచ్చే పండుగ. చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు. కార్తీక మాసంలో శుక్ల పక్ష చతుర్థి తిథి నాడు నాగుల చవితి వస్తుంది. నాయుడుపేట పట్టణంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నాగదేవత ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నాగుల చవితిన పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. సౌభాగ్యానికి, సంతానప్రాప్తికి సర్పపూజ చేయడం అనాదిగా వస్తున్న సంప్రదా యం. కుజ, రాహుదోషాలున్నవారు, సాంసారిక బాధలున్నవారికి శుభం కలుగుతుందనే నమ్మకం. మహిళలు మంగళకరంగా స్నానమాచరించి పుట్టలో పాలుపోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్యే బొజ్జలను సన్మానించిన సర్పంచ్ నగేష్



**రేణిగుంట, మేజర్ న్యూస్:** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని పుష్పగుచు అందించి శాలువాతో సత్కరించిన రేణిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ నగేష్. సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా విజయం సాధించి అనంతరం సమావేశ కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందని తెలిపారు.

## ద్విచక్ర వాహనాల తనిఖీ



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధి లోని రామసముద్రం రోడ్డు చెరువు కట్ట పైన మంగళవారం సాయంత్రం సీఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు వాహన చోదకులు హెల్మెట్లు ధరించి వాహనాల నడపాలని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వల్ల ఉపయోగాలు గురించి వివరించి వారికి అవగాహన కల్పించారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వారికి సూచించారు. లైసెన్స్ లేకుండా రికార్డులు సరిగా లేకున్నా వాహనాలు నడిపే వారికి జరిమానా విధించారు.

## కల్లూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండలం వ్యవసాయ శాఖ అధికారిణి దీప కోరారు. మంగళవారం మండలంలోని కల్లూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తన శుద్ధి వలన కలుగు ప్రయోజనాలు, ఈ సీజన్‌లో నారుమడి, బీజామృతంతో విత్తన శుద్ధి, ఎరువుల వలన కలుగు ప్రయోజనాలు, తదితర అంశాలపై వివరించారు. పశువులు, గొర్రెలు, మేకలు సీజనల్ వ్యాధులు నివారణ, మత్స్యకార, పథకాలు, రాయితీలు గురించి పశు సంవర్ధక శాఖ సిబ్బంది రమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుదిరి రామకృష్ణ



తడ, మేజర్‌న్యూస్: ఉమ్మడి నెల్లూరు జిల్లా మలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికైన కుదిరి రామకృష్ణ, నెల్లూరు అంబేద్కర్ భవనం నందు మంగళవారం కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర మలమహానాడు అధ్యక్షుల ఆదేశాలతో నెల్లూరు జిల్లా మలమహానాడు అధ్యక్షుడు వదనాల వెంకట రమణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుదిరి రామకృష్ణ మాట్లాడుతూ, ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, నాకు ఇచ్చిన బాధ్యతల పట్ల బడుగు, బలహీన వర్గాలైన మాలల కోసం శ్రమిస్తాను అని, డా. బిఆర్. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా వారి ఆశయాలను కొనసాగిస్తానని తెలిపారు.

## కాశీవిశ్వేశ్వర మాన్యాల ఆక్రమణపై సర్వే



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి నడిబొడ్డున గల బస్టాండ్ ప్రాంతంలో గోసల కురప్పల్లి కాశీవిశ్వేశ్వర మాన్యం భూములను దేవాదాయ,రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించి హద్దులను కనుగొన్నారు. ఈ సందర్భంగా గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి కమలాకర్ రావు మట్లాడుతూ దేవాదాయ దర్మాదాయ భూములను కొందరు తమ రాజకీయ పలుకుబడితో ఆక్రమించుకున్నారని, పిర్యాదుల నేపత్యంలో ఎక్కడెక్కడ ఎంతెంత ఆక్రమణ కు గురైనాయో వాటిని గుర్తించి,ఆక్రమణ పై నివేదికను సిద్దంచేసి ఉన్నతాధికారులకు సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పొగమంచుతో జాగ్రత్త!

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని గ్రామీణ రహదారులలో ఉదయాన్నే పొగమంచుతో వాహనాలకు స్వాగతం పలుకుచున్నాయి.ఐతే ఇటువంటి పొగమంచు వలన ప్రమాదాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉన్నాయి.కాబట్టి వాహనచోదకులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అంతే కకుండా ఈ పొగమంచులో ఎదురుగా వస్తున్న వాహనాలు, పాదచారులు కనబడరు కాబట్టి ప్రతి వాహనచోదకులు విధిగా లైట్లు,పార్కింగ్ లైట్లు వేసుకోని రావాలని పాదచారులు అంటున్నారు.



## చెత్తను చెత్తబుట్టలోనే వేయాలి

### – చెత్త బుట్టలు పంపిణీ చేసిన దేవారెడ్డి



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** చెత్తను చెత్తబుట్టలోనే వేయాలని స్థానిక సర్పంచ్,మండల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యా నిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు.మండలంలోని బంగారమ్మపేట పంచాయతీ నందు తడి చెత్త పొడి చెత్త బుట్టలను పంచాయతీ ప్రజలకు చెత్తబుట్టలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను చెత్తబుట్టలో వేయడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు.చెత్త బుట్టలను ఉపయోగించడం వల్ల దోమలు బెడద తగ్గి జ్వరాలు భారిన పడకుండా ఉంటారని తెలియచేసారు.పంచాయతీ ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి అంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పంచాయతీ పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు రోగాన భారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాప్రభ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుహాసిని,సచివాలయం సిబ్బంది పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలి-సిపిఎం



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఇంధన సర్దుబాటు చార్జీల పేరిట డిస్కాంలు ప్రతిపాదించిన 11,826.42 కోట్ల రూపాయల పెంపు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందారపు మురళి,నేత జి. బాలసుబ్రహ్మణ్యంలు ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి సంతోష రావుకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సంతోష రావును కార్పొరేట్ కార్యాలయంలో సిపిఎం నేతలు కలిసి విద్యుత్ చార్జీల ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని కోరారు. 2023 –24 సంవత్సరానికి వినియోగించిన విద్యుత్ పై ఇంధన సర్దుబాటు చార్జీల పేరిట రాష్ట్రంలోని డిస్కాంలు ప్రతిపాదించిన 12 వేల కోట్ల రూపాయల భారం వినియోగదారులు మోయలేరని తెలిపారు. ఇందులో ఎస్పీడీసీఎల్ పేరిట రూ.3, 968.67 కోట్లు ప్రతిపాదించారని గత ఏడాది ఈఆర్‌సి అనుమతి లేకుండానే యూనిట్ కు 0.40 పైసల చొప్పున రాష్ట్రంలో డిస్కాంలు 3700 కోట్ల రూపాయలు వసూలు చేశాయని,ఎస్పీడీసీఎల్ పరిధిలో 1148.89 కోట్ల రూపాయలు ఇప్పటికే వసూలు చేశారని గుర్తు చేశారు. ఇప్పటికే విద్యుత్ నియంత్రణ మండలి 2022–23వ సంవత్సరానికి రూ.6072 కోట్లు వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవాలని అనుమతినిచ్చిందని,2023 – 24 సంవత్సరానికి మరో 11,826.42 కోట్లకు అనుమతి ఇవ్వాలని డిస్కాములు ప్రతిపాదించడం దారుణమైందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ పరిస్థితికి కారణం గత ప్రభుత్వమేనని, ప్రస్తుత ప్రభుత్వం తప్పించు కోవాలనుకోవటం అసమంజసమైందన్నారు. ఇంధన సర్దుబాటు విధానాన్ని తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని గుర్తు చేశారు. ఈ విధానం కారణంగా ప్రజలపై తీవ్రమైన భారాలు పడుతున్నాయని తక్షణం ఈ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఒక్క రూపాయి విద్యుత్ చార్జీ కూడా అదనంగా వినియోగదా రులపై పడకుండా తగిన జాగ్రత్తలు ప్రస్తుత ప్రభుత్వం తీసుకోవాలన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరుగుతున్న ఆశ కార్యకర్తల నెలవారీ సమావేశానికి హాజరైన జిల్లా ఆరోగ్యశ్రీ.కోఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ. 70 సం. వయసు పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు



గురించి వివరించి వారికి ఆ కార్డులను ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. ఈ కార్డు కలిగిన పేదలకు 5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం బీమా అమలు చేస్తుందన్నారు. వారం రోజులలోపు మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని 70 సం. ప్రతి ఒక్కరికి ఈ కార్డులు అందేలా వారి డేటాను ఆన్లైన్లో అప్డేట్ చేయాలని డాక్టర్ సుదర్శన్ ఆదేశించారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు జారీ కావడం లేదని ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు చేయాలనుకుంటే సంబంధిత గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో ఆరోగ్య మిత్రాల ద్వారా అప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకొని ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని ఈ విషయాన్ని ప్రజలకు తెలియపరచాలని డాక్టర్ సుదర్శన్ సూచించారు. ఈ కార్యక్రమంలో యాద మరి వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనంద సాయికి బిసి సంఘ నేతలు ఘన స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులైన ఆనంద్ సాయికి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నేతలు ఘనస్వాగతం పలికారు. పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారానికి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు జనసేన అధ్యక్షులు కల్లూరు నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ సంఘ నేతలు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో బీసీలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారు అన్నదానికి ఆనంద సాయి టీటీడీ బోర్డు సభ్యులుగా నియామకం కావడం నిదర్శనమని నాగరాజు గౌడ్ అన్నారు. శ్రీవారి సేవకి సేవ చేసేందుకు ఆనంద్ సాయికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి ఒనిగల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బుధవారం టిటిడి పాలకమండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేయనున్న నన్నూరి నర్సిరెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు మధు మార్గచారి, జగదీష్ ఆచారి, రామ్మూర్తి గౌడ్, మల్లికార్జున్ రెడ్డి తో పాటు జనసేన బీసీ నాయకులు నెలవాయి మురళీకృష్ణ సత్కరించిన వారిలో ఉన్నారు.

## అడవిని తలపిస్తున్న తహసిల్దార్ కార్యాలయం వైపు వెళ్లే రహదారి



**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల అడవిని తలపిస్తున్న తహసిల్దార్ కార్యాలయం వైపు వెళ్లే అండర్ బ్రిడ్జి రహదారి, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వైపు పరిసర ప్రాంతాలు దట్టమైన చెట్లు నలుగు కావడంతో అడవిని తలపిస్తుంది. కార్యాలయం చుట్టూ అనేక రకాల పనికిరాని చెట్లు సైతం అలుముకున్నాయి. సంబంధిత అధికారులు తమ సిబ్బందితో చెత్తను తొలగించాల్సి ఉండగా కొన్ని నెలలుగా పట్టించుకోకపోవడంతో అది అడవి తలపిస్తూ పాములు చేరే అవకాశం ఉందని కార్యాలయాలకు వెళ్లే ప్రజలు పలువురు వాపోతున్నారు. ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి పిచ్చి చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** నాగుల చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి పుట్టల్లో పాలు పోసి నాగదేవతకు పూజలు చేశారు. మండల కేంద్రమైన పెనుమూరులో చార్వగానిపల్లి గ్రామ సమీపంలో ఉన్న నాగాలమ్మ దేవాలయంలో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగుల చవితి రోజు ఆవు పాలు పుట్టలో పోసి నాగపూజచేసి చలిమిడి, చిమ్మిలి (నువ్వులతో చేస్తారు) అరటిపళ్ళు, తాటి బుర్రగుంజు, నైవేద్యంగా సమర్పిస్తారు.మహిళలు అరటి డొప్పల్లో, పిండి దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. పచ్చని పంట పొలాల మధ్య ఉన్న పుట్టల వద్ద భక్తుల సందడి కనువిందు చేసింది.జన్మరాశిలో రాహువు, కేతువు ఉన్నవారు సర్పదోశ నివారణకు ప్రత్యేక పూజలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు ఆలయంలోని పుట్టలో నాగేంద్రుడికి పాలు పోసి నైవేద్యాలు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చు నాగేంద్రస్వామి అని మొక్కులు చెల్లించారు. దీంతో గ్రామ మహిళలు నాగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కలను చెల్లించుకున్నారు.

## బోర్డు మెంబర్ భానుప్రకాష్‌రెడ్డిని కలిసిన శేషాద్రి కుమార్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డిని జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు. టిడిపి బోర్డ్ మెంబర్గా నియమితులు కావడం సంతోషదాయకమన్నారు. అనంతరం భాను ప్రకాష్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు



# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకు ఘనస్వాగతం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ చైర్మన్‌గా పెనుమూరు మండలం ఎగువపూనేపల్లి గ్రామానికి చెందిన బొల్లినేని రాజగోపాల్ నాయుడును కూటమి ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. మంగళవారం ఉదయం బిఆర్ నాయుడు తన సొంత స్వగ్రామానికి రావడంతో స్థానిక పెనుమూరు మండల నాయకులు మాజీ ఎంపీపీ హరిబాబు నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ బిఆర్ నాయుడుకు దేశంపార్టీ నాయకులు స్వగ్రామం రహదారి నుండి బిఆర్ నాయుడు నివాసం వరకు పెద్ద ఎత్తున మేళతాళాల మధ్య స్వాగతం పలుకుతూ హర్షధ్వానాలు చేయడం జరిగింది. టిటిడి చైర్మన్ స్వగ్రామానికి రావడంతో గంగాధర్ నెల్లూరు, చిత్తూరు ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, జగన్‌మోహన్,



మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు దుశ్శాలువా కప్పి, పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం శోభయాయం కల్పించాలని, పేద ప్రజల సౌకర్యార్థం గా స్వామి వారి దర్శన భాగ్యం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే తిరుమల తిరుపతి దేవ స్థానం ఆలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న బి.ఆర్ నాయుడు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చిత్తూరు జిల్లాలోని కూటమి ప్రభుత్వం నాయకులు ,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ గీరవాణి చంద్రప్రకాష్, తెలుగుదేశం పార్టీ మండల యూత్‌ప్రెసిడెంట్ ఎన్ఎస్.కార్తీక్, మనోహర్ నాయుడు, ఎంఎస్ నాయుడు, గంగాధర్ నాయుడు, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమానవీయ సంఘటనలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**చిత్తూరు పార్లమెంటులో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయి**
**పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తోంది... చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జరుగుతున్న అమానవీయ సంఘటనలపై ఏపీ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంటులో తాజాగా జరుగుతున్న హత్యలు,అత్యాచారాలపై మంగళవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో రోజురోజుకూ హత్యలు, అత్యాచారాలు మితిమీరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాల నేపథ్యంలో పౌరసమాజం, తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పోలీస్ శాఖ సమర్థవం తంగా పనిచేస్తున్నా, ఏదో మూల జరిగే నేరాలు, ఘోరాలు ఆంధ్రప్రదేశ్లో అలజడని సృష్టిస్తున్నాయన్నారు. ఈ సంఘటనలపై కలత చెందిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రభుత్వాన్ని గైడ్ చేశారు. వడమాలపేట లో జరిగినహత్య, అత్యాచార ఘటనకు సంబంధించి, తిరుపతి అర్బన్ పోలీస్ శాఖ వ్యవహరించిన తీరు అభినందనీయమన్నారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని చిత్తూరు ఎంపీ తెలియజేశారు. సమాజంలో అమానవీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరుకూడా బాధ్యతగా వ్యవహరించినప్పుడే సాన్విక లాంటి చిన్నారులు ఘోర అఘాయిత్యాలకు బలికారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. చిత్తూరు పార్ల మెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుతో పాటు చిత్తూరు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సునీల్, టీడీపీ యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ తిరుమలయ్య ఉన్నారు.



# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకు ఘన సన్మానం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న బిఆర్ నాయుడుని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు ఘనంగా సన్మానించా రు. స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్రపటాన్ని అందించి పరుశురామేశ్వర స్వామి ఆలయానికి ఆహ్వానం పలికారు.



# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుని కలిసిన మాధవనాయుడు

**డక్కిలి, మేజర్‌న్యూస్:** టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడును టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వెంపటి మాధవనాయుడు మంళవారం కలిశారు. తిరుమలలో మంగళవారం టీటీడీ చైర్మన్‌గా బిఆర్‌నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమంకు సంబందించి ఆయనతో చర్చించినట్లు మాధవ నాయుడు తెలిపారు. అంతకు ముందు బిఆర్.నాయుడుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన బాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన బిఆర్ నాయుడు టిటిడి చైర్మన్గా బాధ్యతలు తీసుకొన్నాక తిరుమల ఖ్యాతిని మరింతగా పెంచే దిశగా బిఆర్ నాయుడు కృషిచేస్తారని చెప్పారు.



# పల్లె ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తాం

**పెరుమాళ్ల కండిగకు బస్సు సర్వీసు**
**ప్రారంభించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

గడిచిన ఐదేళ్ల నిర్లక్ష్యానికి గురైన పల్లెలను తిరిగి అభివృద్ధి బాట పట్టిస్తాం, పల్లె ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గడిచిన కొన్ని ఏళ్లుగా ఎలాంటి బస్సు సౌకర్యం లేని చిత్తూరు రూరల్ మండలం పెరుమాళ్ల కండిగ గ్రామానికి బెంగుళూరుకు రెండు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను మంగళవారం సాయంత్రం చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రారంభించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నూతన ఆర్టీసీ బస్సులకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే చిత్తూరు నుంచి 38 ఆర్టీసి బస్సులను ప్రారంభించినట్లు చెప్పారు. గ్రామీణ ప్రజలు, విద్యార్థులు, యువత చిత్తూరు పట్టణానికి రాకపోకలు సాగించడానికి వీలుగా ఈ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. సిద్ధంపల్లి, పెరుమాళ్ల కండిగ, హెచ్‌డబ్ల్యూ తదితర గ్రామాల ప్రజలకు ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ మార్గంలోని ప్రజల సైతం ఆర్టీసీ బస్సును ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీ మేయర్ కఠారి హేమలత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భీమనేని చిట్టిబాబు, 2వ డిపో మేనేజర్ రూపశ్రీ ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## వైభవంగా నాగల చవితి వేడుకలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని ఆర్కే విబిపేట పంచాయతీ పరుగు వద్ద ఉన్న నాగాలమ్మ ఆలయం వద్ద నాగల చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి , ఆలయ వద్ద మహిళలు భక్తి శ్రద్ధలతో పుట్టకు పాలు పోసి మొక్కలు తీర్చుకున్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, రాజరాజేశ్వరి ఆలయం వద్ద నాగాలమ్మకు పూజలు నిర్వహించారు. కారేటి గంగమ్మ ఆలయం వద్ద నాగాలమ్మకు పూజ నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ దేవత బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలాజీకి జన్మదిన శుభాకాంక్షలు



**పలమనేరు, మేజర్ న్యూస్:** టిడిపి జిల్లా కోశాధికారి పలమనేరు బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ జన్మదిన వేడుకల సందర్భంగా లేట్ జిల్లేడు గుణశేఖర్ నాయుడు కుమారుడు జిల్లేడు అరుణ్ కుమార్ ఆయన కార్యాలయానికి వెళ్లి శాలువా కప్పి పూలహారం వేసిన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా జనసేన నాయకుడు, బాస్ ఉపాధ్యక్షులుజిల్లేడు అరుణ్ కుమార్ ఆర్ వి బాలాజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్పోర్ట్స్ బాటా పెంపుపై సీఎం డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఉద్యోగ అవకాశాలలో క్రీడాకారులకు స్పోర్ట్స్ కోట రెండు శాతం నుంచి మూడు శాతం పెంపుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడుకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులు స్పోర్ట్స్ కోట పెంపుపై మంగళవారం బాలాజీ కాలనీ కూడలిలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి, శాప్ చైర్మన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి బాణా సెంచరీ స్వీట్స్ పంచిపెట్టుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.యస్.డి.ఒ సయ్యద్, జెన్ అకాడమి కార్యదర్శి, రాష్ట్ర జూడో సంఘం కోశాధికారి చీనేపల్లి కిరణ్ కుమార్, పాటకం వెంకటేష్, కొట్టే హేమంత్ రాయల్, క్రీడా సంఘాలు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడుకు సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా నియమితులయ్యారు. తిరుపతికి విచ్చేసిన ఆయనకు ఓ ప్రైవేట్ హోటల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, పాటకం వెంకటేష్, కోదండరామయ్య, ప్రసాద్, నరేష్ చౌదరి, జెకె రాయల్, గిరిబాబు జగదీష్ టిటిడి చైర్మన్ ను సత్కరించిన వారిలో ఉన్నారు.



# పుత్తూరులో సివిల్ సప్లై డిటి విష్ణు అరెస్ట్



**పుత్తూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్న స్థానిక సివిల్ సప్లై గోడెన్ సి ఎస్ డి టి సి హెచ్ విష్ణును పుత్తూరు పోలీసులు అరెస్టు చేశారు మంగళవారం పుత్తూరు కోర్టులో హాజరు పరచగా కోర్టు 14 రోజులు పాటు రిమాండ్ విధించింది. దీనికి సంబంధించి సిఐ కెవి సురేంద్ర నాయుడు మీడియాతో మాట్లాడుతూ జిల్లా సివిఎస్ మేనేజర్ సుమతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం క్రైమ్ నెంబర్ 166 /2024గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నేరంలో తొలి ముద్దాయి ప్రస్తుతం సూళ్లూరుపేట ఆర్డిఓ ఆఫీసు డిప్యూటీ తాసిల్దారుగా అయినా సిహెచ్ విష్ణును ఈనెల 4వ తేదీన స్థానిక ఆర్ డి యం రైల్వే గేటు వద్ద కాపు కాచి అరెస్టు చేసినట్టు తెలిపారు. ఇతన్ని విచారించగా గత 2022 డిసెంబర్ నుంచి 2024 ఆగస్టు వరకు పుత్తూరు మండలంలో స్టాక్ గోడన్ సివిస్డిటిగా వ్యవహరిస్తూ 5040 పిడిఎస్ ప్రభుత్వ బస్తాలను అక్రమంగా బయట వ్యక్తులకు అమ్మి రూపాయి 29.70 లక్షల సొమ్ము చేసుకున్నట్టు అంగీకరించాడని తెలిపారు. ఈ మొత్తం రూ. 17 లక్షల తనకున్న అప్పులకు చెల్లించినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన మరి కొందరిని విచారించాల్సిన ఉందని దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉందని సీఐ సురేంద్ర నాయుడు తెలిపారు.

## పార్టీ సభ్యత్వాన్ని విజయవంతం చేయాలి



**పలమనేరు. మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి సూచించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు రూ. లక్ష తో మొట్ట మొదటి పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదును చేసుకున్నారు. దీంతో సభ్యత్వ నమోదు కార్డును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పార్టీ సభ్యత్వ నమోదు పొందడం వల్లఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. భీమా సౌకర్యంతో పాటు ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపును తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.బి.సి కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడ్, గిరి,ఖాజాపీర్ నాగరాజు, మదన్, శ్రీధర్,మాబాషా, కిరణ్,దీపికా కృష్ణమూర్తి, బి ఆర్ సి కుమార్, చిన్నీ, సుధాకర్, సురేష్, సురేంద్ర, సుదర్శన్ బాలాజీ, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరుకు చెందిన చక్రి మొట్టమొదటిసారిగా పలమనేరు నుండి సంతోష్ ట్రోఫీ ఫుట్ బాల్ ఆడుతున్న(ఎస్.చక్రి)ఎస్, విసిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బాబు కొచ్ జీ.వి, విక్రం రాజ్ ప్రెసిడెంట్ సి.ఎస్ నవీన్ కుమార్ సెక్రటరీ దిలీప్ కుమార్, పలమనేరు ఫుట్ బాల్ అసోసియేషన్ సభ్యులు అందరూ అభినందలు తెలుపుతూ అద్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ సభ్యులు స్టేట్ ప్రెసిడెంట్ నిలయాద్రి. స్టేట్ సెక్రటరీ డేనియల్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్, ని లయాద్రి హేమంత్ రెడ్డి సెక్రటరీ, కిషోర్ కుమార్ ఆయన మాట్లాడుతూ....ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మక సంతోష్ ట్రోఫీ సీనియర్ పురుషుల గ్రూపు జి నేషనల్ లెవెల్ పోటీలను అనంతపురం జిల్లా వేదికగా ఈనెల 15వ తేదీ నుండి19వ తేదీ వరకు నిర్వహిస్తుందని అన్నారు. ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ వారు ఈ టోర్నమెంటును దేశవ్యాప్తంగా 9 గ్రూపులుగా విభజించి పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. పలమనేరు ఫూట్ బాల్ అసోసియేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## సచివాలయ సిబ్బందికి శిక్షణ



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి సర్వే లో భాగంగా మంగళవారం సచివాలయం సిబ్బందికి శిక్షణా కార్యక్రమాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గూడూరు డివిజన్ అభివృద్ధి అధికారి వాణి రెడ్డి మాట్లాడుతూ అందరూ ఈ శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన వెంటనే ఎటువంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని, సర్వేచేసేసమయంలో ప్రజలందరికీ ఈ సర్వే చేస్తున్నారో ప్రభుత్వం యొక్క ఉద్దేశాలు వారికి వివరించాలనిపేర్కొన్నారు

## వికలాంగులకు నిత్యవసరకులు పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక త్యాగరాజా వీది లోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థలి ఆద్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంద్రమహిళా మండలి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ. చేశారు. ఈ కార్యక్రమానికీ దాతలు గాస్వర్ణలత, పరమేశ్వ రమ్మ వ్యవహరించి 5000 అందజేశారు. ఈ కార్యక్రమానికి రోహిణామ్మ ముఖ్య అతిథిగాహాజరయ్యారు. కార్యక్రమంలో ఆంధ్ర మహిళా మండలి కార్యదర్శి విష్ణువందన ,ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి అనితా సభ్యులు స్నేహాలత రెడ్డి రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, కోడిపర్తి శ్రీధర్,పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్.వి బాలాజీ జన్మదిన వేడుకలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** జిల్లా టిడిపి కోశాధికారి సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా టిడిపి నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. చెన్నై బెంగళూరు జాతీయ రహదారిపై బాణాసంచా పేల్చారు. అనంతరం ఆర్.వి బాలాజీ జన్మదిన వేడుకల సందర్భంగా అన్న క్యాంటీన్లోపేద ప్రజలకు ఉచితంగా మూడు పూటలా భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం అన్న క్యాంటీన్ వద్ద భారీ కేకు ను టిడిపి నాయకులు కార్యకర్తల మధ్య కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసినారు. ఈ కార్యక్రమంలోకుట్టి,గిరి, నాగరాజా, సుబ్రహ్మణ్యం గౌడు, చాంద్ బాషా, దీపికా కృష్ణమూర్తి, కిరణ్,రూపేష్, బి ఆర్ సి కుమార్, జగ్గా, అమ్ములు, మురళీకృష్ణ, ఖాజా, విజయ్, నరసింహ, సుదర్శన్ బాలాజీ, లోకేష్, శ్రీధర్, మదన్, కోటి, సురేష్, శ్యామ్, వెంకటరమణ, పర్వీన్, నదీమ్, శేఖర్, మా భాష,సుబ్బ నాగయ్య, చంద్ర, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థిపై అత్యాచారం అవాస్తవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** యర్రావరపాలెం మండలం రెడ్డివారి పల్లి జిల్లా పరిషత్ హై స్కూలు పాఠశాలకు చెందిన విద్యార్థిపై అత్యాచారం జరిగిందని సంఘటన అవాస్తవమని జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థిని వారి తల్లిదండ్రులను జరిగిన సంఘటన ఆరోపణలపై వాస్తవాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులను తగిన సమాచారం అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినిపై ఎలాంటి దాడి జరగలేదని వాళ్లు తల్లిదండ్రులు చెప్పారని తెలియజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థి పై ఆగాయిత్వం జరిగిందని ప్రచారం చేయడం సరికాదని తెలిపారు. యధావిధిగా విద్యార్థిని పాఠశాలలో చదువు కొనసాగిస్తుందని, అందుకు కావలసిన అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందించాలి

**: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేస్తోందని, జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో నాణ్యతతో కూడిన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవల సదుపాయాల కల్పనపై రుయా, స్విమ్స్, బర్డ్, మెటర్నటీ, అశ్విని ఆస్పత్రుల సూపరింటెండెంట్ లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేస్తో%శీ%దని కావున అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు రోగులకు అందించాలని తెలిపారు. ప్రతిరోజు చికిత్స నిమిత్తం ఇతర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి పేషెంట్లు రావడం జరుగుతుందని వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాల పైన వారికి అవగాహన కల్పించి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబల కుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.శ్రీహరి, డిసిహెచ్ఎస్ ఆనందమూర్తి, రుయా, స్విమ్స్, ఈఎస్ఐ, అర విండ్ ఐ హాస్పిటల్ , మెటర్నిటీ, టీటీడీ అశ్విని ఆస్పత్రుల సూపర్డెంట్లు డా. రవి ప్రభు, డా.రామ్, డా. శ్రీధర్, డా. అశోకవర్ధన్, డా. పార్థసారథి, డా. కుసుమ కుమారి, డిఐఓ డా. శాంతకుమారి, జిల్లా మలేరియా అధికారి డా. రూప్ కుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కోఆర్డినేటర్ రాజశేఖర్, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ మేనేజర్ శివకుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకు ఘన స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి ఆర్ నాయుడుకి రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్. రంగినెని చెంచయ్య నాయుడు. పాల్గొన్నారు.

# బీఆర్ నాయుడుకి స్వాగతం పలికిన టీటీడీ అదనపు ఈఓ

**- నేడు టీటీడీ పాలకమండలి 54 వ అధ్యక్షునిగా బిఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం**



తిరుమల, మేజర్ న్యూస్: టీటీడీ పాలకమండలి చైర్మన్ గా బిఆర్ నాయుడుని నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన. ప్రభుత్వ ఆదేశాలు అనుసారం టీటీడీ 54 వ పాలక మండలి చైర్మన్ గా బిఆర్ నాయుడు రేపు ఉదయం 7:15 గంటలకు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అనేక పేర్లు తెరపైకి వచ్చినా బీఆర్ నాయుడు వైపు కూటమి నేతలు మొగ్గు చూపారు. దీంతో ఆయన పేరును ఖరారు చేశారు. ఇక బీఆర్ నాయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసి కావడం మరో విశేషం. తెలుగు మీడియా రంగంలోనే తమ సంస్థకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడంలో సక్సెస్ అయ్యారు. బిజినెస్ మ్యాన్ గా అనేక సంస్థలను నెల కొల్పి విజయాలు సాధించారు. సనాతన ధర్మ వ్యాప్తి కోసం ఓ ఛానల్ సైతం నడుపుతున్నారు బిఆర్ నాయుడు. గత ప్రభుత్వాలన్నీ రాజకీయ నేపథ్యం ఉన్న నాయకులకే ప్రాధాన్యత ఇస్తూ టీటీడీ చైర్మన్ పదవులను కట్టబెట్టారు. ఈ సారి కూడా అదే విధంగా రాజకీయ పునరావాస కేంద్రంగా టీటీడీ చైర్మన్ పదవిని మారుస్తారని ఊహాగానాలు వినిపించాయి. ఎవరు ఊహించని విధంగా టీవీ ఛానల్ అధినేత బీఆర్ నాయుడు పేరు ఖరారు చేయడంతో ప్రతిపక్ష పార్టీలు ఒకింత షాక్ కు గురయ్యామని చెప్పుకోవాలి. మీడియా రంగంలో అధినేతగా ఉన్న వ్యక్తికి మొదటి సారి ఇలా చైర్మన్ పదవి వరించిందనే చెప్పుకోవాలి. రేపు ఉదయం ముందుగా క్షేత్ర సంప్రదాయం అనుసారం శ్రీ భూ వరహా స్వామి వారిని బీఆర్ నాయుడు కుటుంబ సభ్యులతో కలసి ముందుగా దర్శించుకుంటారు. అనంతరం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయ ప్రవేశం చేస్తారు. అనంతరం శ్రీ వారి సన్నిధిలో టీటీడీ పాలక మండలి చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేస్తారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందిస్తారు. అనంతరం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొంటారు. దర్శనం అనంతరం అన్నమయ్య భవన్ లో మీడియాతో మాట్లాడుతారు. చైర్మన్ ప్రమాణ స్వీకారం అనంతరం సభ్యులు ప్రమాణ స్వీకారం.

# 18లోపు పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించాలి : డిఇఓ కెవిఎన్ కుమార్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజులను ఈ నెల 18వ తేదీలోపు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్.కుమార్ తెలిపారు. రూ.50 అపరాధ రుసుంతో ఈ నెల 19 నుంచి 25 వరకు, రూ.200 అపరాధ రుసుంతో ఈ నెల 26 నుంచి డిసెంబర్ 3 వరకు, రూ.500 అపరాధ రుసుంతో డిసెంబర్ 4 నుంచి డిసెంబర్ 10 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు రూ.125, మూడు సబ్జెక్టులపైన రూ.125 చెల్లించాలని, మూడు సబ్జెక్టుల వరకు రూ.110, వొకేషనల్ విద్యా ర్థులు అదనంగా రూ.60, అండర్ ఏజ్ సర్టిఫికెట్ కావాల్సిన వారు అదనంగా రూ.300, మైగ్రేషన్‌సర్టిఫికెట్స్ కోసం అదనం గా రూ.80 చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ రెగ్యులర్ విద్యార్థులకు వార్షిక ఆదాయం అర్బన్ ప్రాం తాల్లో రూ.20 వేలు, రూరల్ ప్రాంతాల్లో రూ.24 వేలు, అలాగే మాగాణి, బీడు భూమి 2.5 నుంచి 5 ఎకరాలు వరకు ఉన్న కుటుంబాలకు చెందిన వారికి పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. డబ్లూడ బ్లూడబ్లూ.బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్సైట్ ద్వారా ఫీజు చెల్లించాలని తెలిపారు. పరీక్ష ఫీజుతో పాటు అన్ని డాక్యుమెంట్స్, నామినల్ రోలను తప్పులు లేకుండా సమర్పించాలని ప్రధానో పాధ్యాయులను ఆదేశించారు.

# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకి ఘన స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా బిఆర్ నాయుడుకి రేణిగుంట విమానాశ్రయంలో జనసేన పార్టీ ఇంచార్జ్ కోటా వినుత చంద్రబాబు ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయంపై అవగాహన తెలిపేందుకు పొలం పిలుస్తోంది



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని తిన్నెలపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డి ,లక్ష్మీదేవి, తిన్నెలపూడి సెక్రెటరీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు లక్ష్మీదేవి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం పైన అవగాహన లేని వాళ్లకు రానున్నది మంచు కాలమని తెలిపారు మంచు కాలంలో ఏ పంట వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందో వాటి పైన అవగాహన తెలిపేటందుకు వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ రెడ్డి ఉన్నారని తెలిపారు వారిని ఏమైనా ప్రశ్నలు అడగాలనుకుంటే మొహమాటం లేకుండా అడగచ్చని తెలిపారు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మీకు ఏమైనా వ్యవసాయం సంబంధించిన పంట ఇబ్బందులు ఏమైనా ఉంటే నాకు ఫోన్ చేసిన మీకు వివరంగా చెప్తామని తెలిపారు ప్రభుత్వం నుంచి ఏమైనా పథకాలు వస్తే మీ తిన్నులపూడి సెక్రెటరీ కి చెప్తామని తెలిపారు మీకు ఏమైనా ఇబ్బందులు వస్తే నన్ను సంప్రదించాలని తెలిపారు.

# టీటీడీ బోర్డు సభ్యులకు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ సూచనలతో తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో నూతనంగా ఎన్నికైన తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు. చెన్నై లో భారీ స్థాయిలో టెక్సటైల్ వ్యాపారవేత్త పి. రామమూర్తి. మహారాష్ట్ర గవర్నరు డాక్టరు సి.పి. రాధా కృష్ణన్ కుమారుడు సిపి. శాశిలను ఘనంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో కలిసి స్వాగతం పలికారు. వారికి దేవస్థానం శేషావస్త్రం కప్పి. తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి. రాష్ట్ర ఓబీసీ మోర్చా సభ్యులు ఎస్వీ రమణ. నవీన్ రాయల్. పూజారి ప్రేమ్ కుమార్, చింతం రాజా రాయల్, కండ్రిగ యతేంద్ర రెడ్డి, జనం కోసం వేణు, నాని, గిరిధర్ సాయి, సిద్దూ, పొలూరు మధు. కోలా అనిల్, జీ. పోలయ్య, హరీష్, ప్రదీప్, పవన్, షాధిక్, కార్తీక్, బిందు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు

**- తెలుగుదేశం సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య**



**ఓజిలి,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఐదు నెలలలో ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం అందిస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య అన్నారు.రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పాలనతో ప్రజలకు భరోసా నింపుతుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదేనని ఆయన అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దోచుకొని రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారన్నారు. అలాంటి రాష్ట్రా న్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లేందుకు సీఎం చంద్ర బాబు నాయుడు శ్రమిస్తున్నారన్నారు. డీఎస్సీ, లాండ్ టైట్లింగ్ రద్దు, నైపుణ్య శిక్షణ పెంచేందుకు సిల్క్‌సెంటర్లు, పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ జరుగుతోందన్నారు.నాడు కట్టెల పొయ్యిలో వంట చేస్తూ మహిళలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న మహిళల బాధలను గుర్తించిన చంద్రబాబు నాయుడు దీపం పథకంతో 36 లక్షలు ఒకేసారి పంపిణీ చేసి మహిళ జీవితాల్లో వెలుగు నింపారని, నేడు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం-2 ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు.ప్రభుత్వం అందించిన ఈ బృహత్తర పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.పేదల ఆకలి తీర్చడానికి అని ఆయన అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. దీపం పథకంతో ప్రతి పేదోడి ఇంట్లో చంద్రబాబుతో దీపావళి వెలుగులు నిండాయని, కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలకు మరెన్నో కానుకలు అందనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని తల్లీకొడుకి తీవ్ర గాయాలు



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** గుర్తు తెలియని వాహనం ఢీకొని తల్లి కుమారుడికి తీవ్ర గాయాలైన సంఘటన ఎస్ఆర్ పురం మండలం నెలవాయి ఎస్ఎన్ జె షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో చోటు చేసుకున్నది.. పోలీసుల కథనం మేరకు సోమవారం తెల్లవారుజామున తమిళనాడు రాష్ట్రం తిరువల్లూరు జిల్లా పల్లిపట్టు తాలూకా కొత్త కుప్పం గ్రామానికి చెందిన తల్లి విమల ,కుమారుడు హరీష్ ఇద్దరూ ద్విచక్ర వాహనంలో ఎస్ఆర్ పురం మండలం యు ఎం పురం గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వస్తుండగా నెలవాయి ఎస్ ఎన్ జే షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తల్లి కుమారులకు తీవ్ర గాయాలయింది చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో వేలూరు రాణిపేట సీఎంసిలో చికిత్స పొందుతున్నారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుమన్ తెలిపారు.

## 104 సిబ్బంది సమస్యలు పరిష్కరించండి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏర్పేడు 104 సిబ్బంది ఏర్పేడు వైద్యాధికారిణి డాక్టర్ శివప్రియకి వినతిపత్రం అందచేశారు. ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3నెలలుగా వేతనాలు ఇవ్వలేదని అని కుటుంబాలను పోషించటం చాలకష్టం అవుతుందని వాపోయారు. 104సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం రూ.50వేలు ఖర్చుతో నిర్వహించి ప్రజా దనం వృధాకాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్. డిఈఓకు జిఓ7 ద్వారా వేతనాలు ఇవ్వాలని. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పియఫ్ తిరిగి చెల్లించాలి. 74మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డియస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్టులో పెట్టాలి. ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి. ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల. బత్తి రెడ్డి. డ్రైవర్ యోగ నంద. ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిమెంటు రోడ్లు నిర్మాణంకు భూమి పూజ

**శాంతిపురం మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామ అభివృద్ధిలో భాగంగా మంగళవారం రాళ్ళబూదుగూరు నందు నూతనంగా సిమెంటు రోడ్లు కొరకు భూమి పూజ నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎస్.మని మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను మున్ముందు ప్రారంభించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి మురుగేష్, టిడిపి పార్టీ ప్రెసిడెంట్ జయరాజ్, బసవరాజు, కుమార్, రామప్ప, శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శి సాదిక్, వీఆర్వో చెంగల్ రాయుడు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నాం: కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో ఉత్పన్నమయ్యే మురుగునీరు డ్రెయినేజీ కాలువల ద్వారా సాఫీగా వెళ్లేలా అన్ని చర్యలు చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. మంగళవారం ఉదయం 14 వ డివిజన్ లోని ఎమ్మార్ పల్లి, మజ్జిగ కాలువ, బైరాగిపట్టేడ, కేశావయన గుంట ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణతో కలసి డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. అలాగే 15వ ఫైనాన్స్ నిధులతో న్యూ బాలాజీ కలని, చింతలచెను, అన్నమయ్యమార్గ్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన మురుగు కాలువల్లో ఇప్పటికే మురుగు మట్టి, చెత్త తొలగించడం జరిగిందని అన్నారు. దీంతో మురుగు నీరు, వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా సజావుగా వెళ్ళాయని అన్నారు. అదే విధంగా మిగిలిన కాలువల్లో చెత్త తొలగింపు పనులు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మహేష్, ఏసిపి బాలాజీ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.



## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మఠం,ముల్లూరు కృష్ణాపురం గ్రామాలలో రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశానుసారం మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి ఆధ్వర్యంలో మంగళవారం సమాచార హక్కు చట్టం-2005పై ప్రజలకు, అధికారులకు, మఠం, ముల్లూరు కృష్ణాపురం రైతుసేవా కేంద్రాల సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు సమాచారాన్ని పొందవచ్చు అన్నారు.ఏ అధికారుల నుండి అయినా ఏ అధికార నియంత్రణ కింద ఉన్న ఏ సమాచారైన ఈ చట్టం కింద పొందగలిగే హక్కు ఉందని దీని కింద వివిధ సెక్షన్ లలో సెక్షన్-5(3,4,5) మరియు సెక్షన్-8(1,2,)లో కింద వివిధ అధికారులకు ఉన్న డ్యూటీస్,కాల పరిమితులు సెక్షన్ 8(1,2,3) సమాచార హక్కు చట్టం-2005ల గురించి వివరించారు. భారత పౌరుడు అడిగిన సమాచారం ఏ అధికారైన 30రోజుల లోపల జిరాక్స్ కాపీలుగా,సిడి రూపంలో,పెన్ డ్రైవ్ రూపంలో తగిన ధ్రువీకరణ ద్వారా కోరిన వ్యక్తికి సమాచారం అందించవచ్చుఅన్నారు. లేని సమక్షంలో అధీకృతాధికారి ద్వారా సమాచార నిమిత్తం అభ్యర్థించుకోవచ్చు అని తెలిపారు సమాచారం ఇవ్వకపోతే రాష్ట్ర సమాచార కమిషన్ పరిధిలో రోజుకు 250 చొప్పున గరిష్టంగా 25 వేల రూపాయలు జరిమానా విధించబడుతుందని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో ఆపోజి రైతు సేవా కేంద్రాల సిబ్బంది,రైతులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేను కలసిన దొరైరాజు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టిటిడి ఉద్యోగుల సహకార బ్యాంకు డైరెక్టర్‌గా నూతనంగా ఎన్నికైన దొరై రాజు మంగళవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిశారు. బ్యాంకు అభివృద్ధి పథంలో తన వంతు పాత్ర పోషించాలని దొరైరాజుకు ఎమ్మెల్యే సూచించారు. దొరైరాజును శాలువ కప్పి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉద్యోగుల సమన్వయ కమిటీ కన్వీనర్ విజయ్ కుమార్, రామకృష్ణ, బాలాజీ, జయకుమార్ పాల్గొన్నారు.



## ఆర్డీఓ గారు మా గ్రామాన్ని కాపాడండి... ఆరిమేనుపాడు గ్రామస్తులు మొర

### ఆరిమేనుపాడు క్వారీని పరిశీలించిన ఆర్డీఓ

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరిమేనుపాడు క్వారీని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి మంగళవారం ఓజిలి తహసీల్దార్ పద్మావతి, ఇరిగేషన్, మైనింగ్, పోలీస్ పలు శాఖల అధికారులతో కలిసి ఆరిమేనుపాడు క్వారీ స్థలాన్ని పరిశీలించారు. అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరిమేనుపాడు గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ క్వారీ అనుమతులను రద్దు చేయాలని మా గ్రామాన్ని కాపాడాలని సూళ్లూరుపేట ఆర్డిఓని కోరారు. అధికారులు గానీ, గ్రామస్తులుగాని ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. కొండను నమ్ముకుని మేము జీవనం సాగిస్తున్నామని వారు తెలియజేశారు. వర్షాకాలంలో కొండమీద పడ్డ నీరు మా చెరువుకు వస్తాయని ఆ నీటితోనే వరిసాగు చేసుకుంటామన్నారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు ఈ కొండమీదనే మేతకు తీసుకెళ్తామన్నారు. ఇన్ని రకాలుగా ఉపయోగించుకునే గ్రామం ఉందని గ్రామస్తులు ఆర్డీవోకు తెలియజేశారు. ఈ కొండను త్రవ్వితే జీవనాధారం కోల్పోతామని ఎంతోమంది బతుకులు రోడ్డున పడుతాయని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. మా గ్రామాన్ని కాపాడాలని క్వారీ అనుమతులు రద్దు చేయాలని గ్రామస్తులు కోరారు.

**ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తాం: ఆర్డీఓ కిరణ్మయి**

నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి ఫోన్లో వివరణ కోరగా ఆర్డీవో మాట్లాడుతూ ఆరిమేనుపాడు క్వారీని తనిఖీ చేసి గ్రామస్తులతో మాట్లాడటం జరిగిందని నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆమె తెలియజేశారు. ఆమె వెంట ఓజిలి తాసిల్దార్ పద్మావతి, ఇరిగేషన్, మైనింగ్, పోలీస్, పలు శాఖల అధికారులు ఉన్నారు.



## జనావాసాల్లోకి వన్యప్రాణులు రాకుండా చర్యలు చేపడదాం

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జనావాసాల్లోకి వన్యప్రాణులు రాకుండా చర్యలు చేపడతామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. కరకంబాడి మార్గంలోని బయోట్రిమ్, ఫారెస్ట్ నుండి వన్యప్రాణులు ఉపాద్యాయ నగర్‌లోనికి వస్తున్నాయని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు కమిషనర్ కు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్టేట్ సిల్వికల్చరిస్ట్ నరేంద్రన్ తో కలసి కమిషనర్ బయోట్రిమ్, ఉపాధ్యాయనగర్ ప్రాంతాలను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ వన్యప్రాణులు జానావాసాల్లోకి వస్తున్నాయని ఫిర్యాదులు ఎక్కువగావస్తున్నాయన్నారు. అవి రాకుండా తగు చర్యలు చేపడదామని అన్నారు. ఉపాధ్యాయ నగర్ వైపు ప్రహరీ గోడ నిర్మించాలని పరిశీలన చేస్తున్నామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఉపాధ్యాయ నగర్‌రోడ్డు వెంబడి ఉన్న డ్రెయినేజీ కాలువలో చెత్త తీసి బయోట్రిం వైపు వేయడం, వర్షాలు వచ్చినప్పుడు డ్రెయినేజీ పొంగి బయో ట్రిమ్‌లోకి వస్తున్నాయని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కమిషనర్‌ను కోరారు. అలాగే బయో ట్రిమ్ నందు నివాసం ఉంటున్న వారి వద్ద ఉత్పన్నమయ్యే చెత్తను తీసుకెళ్ళి చర్యలు చేపట్టాలని కోరారు. డ్రైనేజీ కాలువలో చెత్తను, నివాసాల్లో ఉత్పన్నమయ్యే చెత్తను తరలించేందుకు ఫారెస్ట్ అధికారులతో చర్చించి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయాలని హెల్త్ ఆఫీసర్ ను కమిషనర్ ఆదేశించారు. అలాగే బయో ట్రిమ్ లోకి కుక్కలు వెళ్లకుండా పట్టి స్టరిలైజ్ చేయిస్తామని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, అసిస్టెంట్ సిల్వికల్చరిస్ట్ పవన్ కుమార్, అసిస్టెంట్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సోమ శేఖర్ ఉన్నారు.



## అక్రమమద్యం పై ఉక్కుపాదం

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న మద్యంపై చిత్తూరు డివిజన్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో నాయుడుపేట సెబ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు.మండలంలోని తల్వాయిపాడు గ్రామం నందు కనపర్తి అంకమ్మ అక్రమంగా తరలిస్తున్న 30 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని నాయుడుపేట సెబ్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ దాడులలో చిత్తూరు డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ శ్రీనివాస చారి,చిత్తూరు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయలబ్ధి కోసం బడుగు బలహీన వర్గాల బిడ్డలను అభాసుపాలు చేయెద్దు : ఎమ్మెల్యే నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తన రాజకీయ లబ్ధి కోసం మాజీ ఎమ్మెల్యే, అపరిచితుడు అయిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల బిడ్డలను అబాసుపాలు చేయటం తగదని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం యర్రావారి పాలెం మండలంలో యల్లమంద దళిత వాడకి చెందిన ఓబిడ్డ పైన గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేస్తే,దానిని చెప్పరాని పదాలతో చెవిరెడ్డి వైసీపీ సోషల్ మీడియాలో ఏదో జరిగిపోయినట్లుగా చిత్రకరించి ప్రచారం చేసిన నేపథ్యంలో మంగళవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మీడియా సమావేశం నిర్వహించారు. నాయకులతో కలిసి నాని మాట్లాడుతూ పరాయి బిడ్డలపైన లేనిపోని అభాండాలు వేయటం అపరిచితుడు మానుకోవాలని హితవు పలికారు.గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో తన బిడ్డ గాయాలు పాలు అయిందే గాని,దేవుని దయవల్ల తన బిడ్డ ఎలాంటి అత్యాచారానికి గురికాలేదని సాక్షాత్తు బాధితురాలు అయిన బాలిక తండ్రే చెప్పినా చెవిరెడ్డి బాలిక పైన తప్పుడు ప్రచారం చేయటం చట్టరీత్యా నేరమన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలని నీబిడ్డల పైన చేయటానికి నీవు పూనుకుంటావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలిక పైన దాడి జరిగిన మరు నిమిషం నుంచి తమ కూటమి పార్టీల నాయకులు,నేను ,నా సతీమణి సుధా రెడ్డి బాలిక కుటుంబానికి ధైర్యం చెబుతూ మెరుగైన వైద్యం అందించటానికి కృషి చేస్తున్నమన్నారు. ఇన్ని రోజులు నా కుటుంబం పైన దుస్ప్రచారం సాగించినా ఓపిక పట్టానని, దానిని అలుసుగా తీసుకొని అభం శుభం తెలియని పసిబిడ్డలపైన ఆబాండాలు వేస్తూ వీధిలోకి లాగటం మానుకోకుంటే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత పది సంవత్సరాలుగా చెవిరెడ్డి అనబడే నీవు చేయని ఆఘాయిత్యాలు లేవని, ఇవన్నీ చూసే ప్రజలు నిన్ను ఘోరంగా ఓడించారని గుర్తు చేశారు. నీవు చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోయినా ,సంక్షేమదిశగా నడిపించలేక పోయినా ప్రజలు బాధపడలేదు కాని, లేనిపోని విషయాలతో బడుగు బలహీన వర్గాల బిడ్డల పైన ఆబాండాలు వేస్తే మాత్రం నీకు తగిన బుద్ధి చెప్పటానికి వెనుకాడరని హెచ్చరించారు. పీహెచ్డీ చేశానని చెప్పుకునే నీకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించే గదిలోకి వెళ్ళకూడదని ఇంకిత జ్ఞానం లేకపోవడం నీలోనే రాక్షసత్వాన్ని తెలియపరుస్తున్నదన్నారు. ఇలాంటి విషయాలతో నీవు రాజకీయ లబ్ధి పొందగలవనుకుంటే పప్పులో కాలేసినట్లేనని, ఏ విషయంలోనైనా నిజానిజాలు గ్రహించి మసలుకుంటే మంచిదన్నారు. చేతనైతే ప్రజలకు నిస్వార్ధపూరితమైన సేవ చేయాలే గాని ఎవరో కన్నబిడ్డ అనుకుని లేనిపోని నీలాప నిందలు వేయటాన్ని సమాజం సహించదన్నరు. ఇలాంటి చట్ట వ్యతిరేక ప్రచారాలు చేయటం మానుకోవాలని లేకపోతే చట్టం ముందు, ప్రజల ముందు తీరని పరాభవం పొందక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, బాలిక తల్లిదండ్రులు, బంధువులు వున్నారు.

